నవతెలంగాణ
మెదక్
1
గురువారం | 29 ఆగస్టు 2024 | www.navatelangana.com

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న తహసీల్దార్ సస్పెండ్

నవతెలంగాణ-జోగిపేట : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రమైన అందోల్ మండలంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి వేటు వేశారు. ఈనెల 27న అందోల్ జోగిపేట పట్టణంలో డ్రైడే కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మిక తనిఖీలు చేసిన విషయం విధితమే. ఆ తనిఖీ సమయంలో అధికారులు అందుబాటులో లేకపో వడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండడంతో ఆమె చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోం ది. కొద్దిరోజులుగా విధుల్లో నిర్లక్షం వహిస్తు అందుబాటులో లేని అందోల్ తహ శీల్దార్ నజీమ్ ఖాన్‌ను కలెక్టర్ సస్పెండ్ చేశారు. తహసీల్దార్ విధులకు హాజరు కాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, అందుబాటులో లేని విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వలేదని ఆయనపై వేటు పడింది. జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తనిఖీ చేస్తున్న సమయంలో కూడా పలువురు రోగులు ఆమెకు ఫిర్యాదులు చేశారు. దీంతో జోగిపేట ప్రాంతీయ వంద పడకల ఆసుపత్రి డాక్టర్లు నాగరాజు, దివాకర్ లకు సస్పెండ్ చేశారు. అందోల్ బస్తీ దవా ఖాన డాక్టర్ రిజ్వాన్ రికార్డులు సరిగ్గా నిర్వహించకపోవడం, డ్రెస్ కోడ్ లేకపోవడంతో మెమో జారి చేశారు. స్టాఫ్ నర్స్ రాథోడ్ రేణుక విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం, నిర్లక్ష్యంగా ఉండడంతో ఆమెను తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

పాలసముద్రం చెరువు కబ్జాపై ఫిర్యాదు

తహసిల్దార్, పోలీస్ స్టేషన్‌లో ఇరిగేషన్ అధికారులు, ఫిర్యాదు
అక్రమార్కులపై ఇరిగేషన్ శాఖ దృష్టి
నవతెలంగాణ-ములుగు



సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండ తిమ్మాపూర్ గ్రామంలోని పాలసముద్రం చెరువు అక్రమలపై ఇరిగేషన్ శాఖ అధికారులు దృష్టి సారించారు. గ్రామంలోని సర్వేనెంబర్ 139 లో పాలసముద్రం చెరువు శిఖంలో ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన వ్యక్తులు కబ్జకు పాల్పడుతూ ఎఫ్‌టీఎల్‌లో ప్రహరీ నిర్మించిన వ్యక్తులపై చట్టరిత చర్య తీసుకోవాలని ములుగు తహసీల్దార్, పోలీస్ స్టేషన్లో ఏ ఈ ఒసామా ఫిర్యాదు చేశారు. పోలీసులు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి వివరణ కోరితే ఈ రోజు వచ్చింది వాస్తవమే విచారణ చేసి శిఖం భూమిలో అక్రమాలు ఉంటే తొలగిస్తామని తెలిపారు

రుణమాఫీ గోస



- రూ.2 లక్షల మాఫీ కొందరికే
- ఆధార్, రేషన్‌కార్డు తిరకాసు
- మాఫీ కాని రైతుల కుటుంబ సర్వే
- రోజుకు రెండుమూడు గ్రామాల్లో అధికారుల విచారణ
- నేడు సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో 15 లక్షల ఎకరాల వరకు పత్తి, వరి పంట సాగవుతుంది. చెరకు, కంది, మినుము, జొన్న, మొక్కజొన్న, ఉల్లి, ఆలుగడ్డ, మామిడి, సపోట, జామ వంటి పంటలతో పాటు పూలు, కూరగాయల సాగు గణనీయంగా ఉంది. సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో సాగునీటి వనరులు పుష్కలంగా ఉండడంతో వరి ప్రధాన పంటగా ఉంది. సంగారెడ్డి జిల్లాలో పత్తి ప్రధాన పంటగా ఉంది. మూడు జిల్లాల్లో కలిపి పత్తి, వరి పంట 15 లక్షల వరకు సాగవుతుంది. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రూ.2 లక్షల పంట రుణాల్ని మాఫీ చేస్తామని కాంగ్రెస్ చెప్పడంతో రైతులు సంతోషించారు. తీరా మూడు దశల్లో చేసిన మాఫీలో 40 శాతం మంది రైతులకు వర్తించకపోయే సరికి తీవ్ర నిరాసకు గురయ్యారు. ఇప్పటి వరకు మూడు దశల్లో కలిపి 195493 మంది రైతులకు రూ.2306.60 కోట్ల రుణాల్ని మాఫీ చేశారు. మరో రెండు లక్షల మంది రైతుల వరకు మాఫీ కాని వాళ్లు ఉన్నారు. వీరిలో రూ.2 లక్షల కంటే ఎక్కువ అప్పు ఉన్న వాళ్లు ఉన్నారు. అలాగే రూ.2 లక్షల కంటే తక్కువ అప్పు ఉన్నప్పటికీ రేషన్‌కార్డు లేదని, పట్టాదారు పాసుపుస్తకంలేదని, ఉన్నా పేర్లు తప్పుగా ఉన్నాయని, ఆధార్‌లో సాంకేతిక సమస్యలున్నాయని చెప్పి మాఫీ వర్తింప చేయలేదు. గ్రామీణ వికాస బ్యాంకులు, ఎస్‌బీఐ, యూనియన్, ఇతర బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులు రెగ్యులర్‌గా రెన్యూవల్ చేసుకున్నారు. కొందరు మాత్రమే సకాలంలో రెన్యూవల్ చేయకపోవడం వల్ల వడ్డీ పెరిగిపోయి రూ.2 లక్షలు దాటింది. ఇప్పటికే మాఫీ వర్తించని రైతులు ఆందోళనకు దిగారు. బ్యాంకులు, వ్యవసాయ అధికారుల కార్యాలయాల చుట్టు తిరిగి ధర్నాలు కూడా చేశారు. అయినా ఇంత వరకు క్లారిటీ రాకపోయే సరికి మరింత ఆందోళనకు గురవుతున్నారు. కొండాపూర్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో 300 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలున్నాయి. దీంతో స్థానిక బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్నారు. అయితే అట్టి భూముల్ని సాగు యోగ్యం కానివంటూ ఆ రైతుల రుణాల్ని మాఫీ చేయలేదు. దీంతో ఒకే ఊర్లో 300 మంది రైతులు పంట రుణాలు మాఫీ కాకపోయే సరికి ఆందోళన చెందుతున్నారు. కొన్ని గ్రామాల్లో చిన్న చిన్న కారణాల చేత మాఫీ జాబితాలో చేర్చలేదు.

> పంట రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు అరిగోస పడుతున్నారు. ఇటు బ్యాంకుల్లో అప్పు పెరిగిపోతుండగా పంటల సాగు కోసం అప్పు పుట్టక ప్రయివేట్ వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తుంది. రూ.2 లక్షల రుణమాఫీ పథకం ప్రచార ఆర్బాటం తప్ప 40 శాతం మంది రైతులకు మేలు చేయలేదు. పట్టాదారు పాసు పుస్తకం, రేషన్‌కార్డు లేదని, ఆధార్‌లో తప్పులున్నాయని, రెండు లక్షలకు మించి అప్పు ఉందని కొర్రీలు పెట్టి మాఫీ కాకుండా చేశారు. దీంతో రైతులు వ్యవసాయ అధికారులు, బ్యాంకుల చుట్టు తిరిగి అలసిపోయారు. ఆఖరికి మాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం చెప్పడంతో కుప్పలుతెప్పలుగా రైతులు దరఖాస్తు చేశారు. అయినా మాఫీపై క్లారిటీ ఇవ్వలేదు. తాజాగా మాఫీ కాని రైతుల కుటుంబ వివరాలు సేకరించి విచారణ చేసేందుకు అధికారుల బృందాలు గ్రామాల్ని పర్యటిస్తున్నాయి. ఏలాంటి షరతుల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణం మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆందోళనలకు పిలుపు నిచ్చింది. గురువారం తహసీల్దార్ల కార్యాలయాల వద్ద రైతులు ధర్నాలు చేయనున్నారు.

రైతు కుటుంబాల విచారణ

ఈ నెల 28 నుంచి గ్రామాల్లో పర్యటించి రుణమాఫీ కాని రైతుల కుటుంబాల్ని విచారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఉమ్మడి మెదక్ జిల్లాల్లోని వ్యవసాయ, బ్యాంకు ఇతర అధికారుల బృందాలు 28 నుంచి వచ్చే నెల 12 వరకు విచారణ చేయనున్నారు. రైతు రుణమాఫీ వర్తించని రైతులు ఆందోళనకు దిగడంతో ప్రభుత్వం వారి నుంచి దరఖాస్తుల్ని కోరింది. దీంతో మాఫీ కాని రైతులు ఎగబడి వ్యవసాయ అధికారులకు రైతు సమాచార పత్రాన్ని నింపి ఇచ్చారు. అందులో పొందు పర్చాల్సిన రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, అప్పు వివరాలు, పట్టాదారు పాసుపుస్తకం ఇతర వివరాల్ని అందజేశారు. అయితే వాటిని పరిశీలించి పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం మళ్లీ ఇంటింటి విచారణకు పూనుకుంది. రుణమాఫీ కాని రైతులు అధికారులు గ్రామాలకు వచ్చే రోజున విధిగా ఊరిలో ఉండాలి. కుటుంబ సభ్యుల రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం వివరాల్ని చూపించాలంటున్నారు. వాటిని చూసి విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా

గొల్లపల్లి జయరాజ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

జిల్లాలో సగం మంది రైతులు రుణమాఫీకి నోచుకోలేదు. 2.50 లక్షల మంది వరకు వివిధ బ్యాంకుల్లో పంట రుణాలు పొందారు. వారిలో కేవలం లక్షలోపే రుణాలు మాఫీ అయ్యాయి. మిగతా రైతుల రుణాలు వివిధ కారాణాల చేత మాఫీ చేయలేదు. ఆ రైతులంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎన్నికల్లో చెప్పినట్లుగా ఏలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకూ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం ద్వంద ప్రమాణాలు పాటిస్తుంది. ఎన్నికల్లో చెప్పిన మాటలకు ఆచరణలో చేస్తున్న పనులకు పొంతనలేదు. మాఫీ వర్తించని రైతులు గురువారం తహసీల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నా కార్యాక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలి. ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేలా ధర్నాలు జరగాలి. రైతులందరికీ రుణమాఫీ అయ్యే వరకు పోరాటం కొనసాగనుంది.

విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగ ఫలితమే నేడు రైతులకు ఉచిత కరెంటు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగ ఫలితమే నేడు రైతులకు ఉచిత కరెంటు లభించిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి అన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) నిర్వహించిన పోరాటంలో బషీర్‌బాగ్‌లో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వాములకు సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యాలయంలో నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు విధానాలను అమల్లో భాగంగా రాష్ట్ర విద్యుత్తును ప్రైవేటీకరణ చేయడం కోసం ప్రయత్నం చేయగా విద్యుత్ ప్రవేటీకరణ ఆపాలని రైతులకు పేదలకు విస్తరణ ఇవ్వాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఆరు నెలల పాటు వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషమైన మద్దతు లభించిందన్నారు. ప్రభుత్వం ప్రజలు చేస్తున్న ఆందోళన పట్టించుకోకుండా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ముందుకెళ్లడానికి ప్రయత్నం చేయగా వామపక్ష పార్టీలు 2000 సంవత్సరం ఆగస్టు 28న చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. శాంతియుతంగా బషీర్బాగ్ చౌరస్తా వద్ద నిరసన చెబుతున్న వామపక్ష పార్టీల కార్యకర్తలు ప్రజలపై చంద్రబాబు ప్రభుత్వం పాసవికంగా కాల్పులు జరిపించింది ఈ కాల్పుల్లో కామ్రేడ్ రామకృష్ణ, బాలస్వామి , విష్ణువర్ధన్ అమరులైనారన్నారు. అనేకమందికి గాయాలయ్యా యన్నారు. ఈ పోరాట ఫలితంగా ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణను నిలిపివేసిందని గోపాలస్వామి స్పష్టం చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం జరిగిందన్నారు. దాంతోపాటు విద్యుత్ ప్రైవేటీకరణను నిలిపివేశారన్నారు. సినారు ప్రస్తుతం పేద ప్రజలకు ఇండ్లలోకి కూడా ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు సిపిఎం విద్యుత్ పోరాట ఫలితంగానే వచ్చిందన్నారు. సంస్కరణలు కూడా అమలు చేయడంలో ఆనాటి ప్రభుత్వం వెనుకడుగు వేసింది. కానీ వీడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యుత్తును మొత్తం అంబానీ ఆదానికి అప్పజెప్పి దేశాన్ని రాష్ట్రాన్ని అంధకారం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు విద్యుత్ ప్రయోగికన జరిగితే దేశంలో రైతులకు ప్రజలకు విద్యుత్తు పూర్తిస్థాయిలో అందుదన్నారు ఉద్యోగస్తులకు ఉద్యోగ భరోసా ఉండదన్నారు కొత్తవారికి ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతాయి అన్నారు బిజెపి చేస్తున్న బొగ్గు గనుల ప్రైవేటీకరణను రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకొని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విద్యుత్ లోటు రాకుండా చూడాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో విద్యుత్ పోరాట అమరవీరుల స్పూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జాలిగపు శిరీష, దాసరి ప్రశాంత్, చెప్యాల సంతోష్, బత్తుల అభిషేక్ పాల్గొన్నారు.

360 ఎకరాల ప్రభుత్వ భూమికి పూర్తిస్థాయిలో గోడ నిర్మించాలి

జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి
నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం చుట్టూ ప్రక్కల దుద్దెడ, మర్పడగ గ్రామ పరిధిలోని సుమారు 360 ఎకరాల ప్రభుత్వ భూమి కి సంభందించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కలెక్టర్ కార్యాలయంను అనుకోని ఉన్న భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అదికారులు మ్యాప్‌ను చుపిస్తు ఎక్కడెక్కడ ఎమెమీ ఉన్నాయో వంటి విషయాలను కలెక్టర్‌కి క్షేత్ర స్థాయిలో క్లుప్తంగా వివరించారు. కలెక్టరేట్ కోసం భూమి ఇచ్చిన వారికి ఇందులో కేటాయించిన భూమిలో లేఅవుట్ చేసి ప్లాట్లను అందించాలన్నారు. ప్రహరి గోడ నిర్మాణం అక్కడక్కడా సుమారు 500మీటర్ల మేర మొత్తం నిర్మిస్తే పూర్తి అవుతుందని అధికారులు కలెక్టర్ కి తెలుపగా ఎలాంటి సమస్యలు ఎదురైన పరిష్కరించి ప్రహరి గోడ నిర్మాణం పూర్తి చెయ్యాలన్నారు. జిల్లా కోర్టు కాంప్లెక్స్‌కి కేటాయించిన 10 ఎకరాల స్థలాన్ని చుశారు. రాజీవ్ రహదారి నుంచి కోర్టు కాంప్లెక్స్ కి తాత్కాలికంగా దారిని నిర్మించేందుకు, లేఅవుట్ డెవలప్ చెయడానికి, మీగత ప్రహరీ గోడ నిర్మాణం కి సంబంధించిన ప్రపోజల్ పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారితో చర్చించి దానికి ఎస్టిమేట్ తయారు చేసి నిర్మాణాలు పూర్తి చేసెందుకు చర్యలు చేపడతామని తెలిపారు. కలెక్టర్ వెంట ఎడి సర్వే ల్యాండ్ వినయ్ కుమార్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్ తదితరులు హాజరయ్యారు.

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుదాం

నవతెలంగాణ-కొండాపూర్, సదాశివపేట





విద్యుత్ పోరాట మరవీరుల వర్ధంతి సందర్బంగా మండల పరిధిలోలోని మాందాపూర్ గ్రామంలో విద్యుత్తు అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు.. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజ్, సదాశివపేటలో పార్టీ ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమారు వేర్వేరుగా మాట్లాడుతూ.. 2000 సంవత్సరం ఆగస్టు 28న సీపీఐ(ఎం) వామపక్షాల ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ నిర్వహించగా.. హైదరాబాదు బషీర్బాగ్‌లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాల్పులు జరిపి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలను హత్య చేయించదని ఆరోపించారు. 27 మంది పైన కాల్పులు జరపగా నెలలు తరబడి చికిత్స పొందారన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, విద్యుత్తు ప్రైవేటీకరణ ఆపాలని 100 రోజులపాటు సీపీఐ(ఎం) వాపక్ష ఆధ్వర్యంలో పోరాటం సమరశీలంగా జరగ్గా.. చివరి దశలో కాంగ్రెస్ కలిసి వచ్చి బషీంబాగ్ కార్యక్రమంలో పాల్గొన్నదన్నారు. నాటి నుండి దాదాపు 15 సంవత్సరాల పాటు కరెంటు చార్జీలు పెరగలేదని, విద్యుత్ ప్రవేటికన ఆగిందన్నారు. నేడు మళ్లీ ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి నాయకత్వంలో విద్యుత్తు సవరణ చట్టం 2020 తీసుకొచ్చి మొత్తం రైతుల పైన ప్రజల పైన విపరీతమైన భారాలు వేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తారని మీటర్లకు చార్జీలు నెలకు రైతులు రు.3000 నుండి రు.3500 చెల్లించాల్సి వస్తుందన్నారు. గృహ వినియోగదారులు,ఫ్యాక్టరీ యజమానులు, వ్యాపారస్తులకు వాణిజ్య సంస్థలకు మూడు కేటగిరీలుగా స్లాబులు పెట్టి చార్జీలు పెట్టారని, నేడు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇవేమీ లేకుండా ఒకటే స్లాబు పెట్టి పెట్టుబడుదారులకు, వాణిజ్య వ్యాపారులకు, కుటుంబ వినియోగదారులకు అందరికీ ఒకటే స్లాబ్ పెట్టి దోపిడీ చేసేందుకు ప్రైవేటు సంస్థలకు విద్యుత్తును అప్పగించేందుకు సబ్ కాంట్రాక్ట్ లైసెన్సు పద్ధతి తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి అధికారం లేకుండా భారాలు మోపేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటమే విద్యుత్ అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కొండాపూర్‌లో సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్, సిపిఎం కొండాపూర్ మండల కార్యదర్శి రాజయ్య, మండల నాయకులు బాబురావు, అర్జున్,అజయ్, శాంతమ్మ, అమృతమ్మ, జానయ్య, సంజీవులు, సదాశివపేటలో ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్, బస్సు డ్రైవర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, పాపయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

బాధ్యత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
అనాథలుగా మారిన భార్యాపిల్లలు
నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన అక్బర్ పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి మాదన్నపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వీరారెడ్డిపల్లి గ్రామ శివారులో షేక్ యాకుబ్(43) తమ వ్యవసాయ పొలం వద్ద బోరు కరెంట్ స్టార్టర్ డబ్బా ను మరమ్మత్తులు చేసేటప్పుడు ప్రమాదవశాత్తు కరెంట్ వైర్ తగిలి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్ తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి హుండీ లెక్కింపు

హుండీ ఆదాయం రూ.26,26,142
అన్నదానం హుండీ ఆదాయం రూ.1,83,476
నవతెలంగాణ - పటాన్ చెరు

పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ



పరిధిలోని గణేష్ గడ్డ నందు స్వయంభుగా వెలిసిన శ్రీ సిద్ధి గణపతి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపును నిర్వహించారు. శ్రీ సిద్ధి గణపతి ఆలయానికి సంబంధించిన 103 రోజుల హుండీ ఆదాయం రూ.26,26,142 (ఇరవై ఆరు లక్షల ఇరవై ఆరు వేల ఒక్క వంద నలభై రెండు రూపాయలు), అలాగే అన్నదానం హుండీ ఆదాయం రూ.183,477 (ఒక లక్ష ఎనభై మూడు వేల నాలుగు వందల డెబ్బై ఏడు రూపాయలు) వచ్చిందని ఆలయ ఈఓ ఎస్.లావణ్య తెలిపారు. హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు సమక్షంలో కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హుండీలో వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర్, అర్చకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ, అజయ్ శర్మ, అయ్యప్ప పంతులు, జగదీశ్ స్వామి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచాలి

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య
నవతెలంగాణ-పటాన్‌చెరు



వికలాంగుల పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా 5 వేలకు పెంచాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గం సమావేశం బుధవారం పట్టణంలోని శ్రామిక్‌భవన్‌లో నియోజకవర్గం అధ్యక్షురాలు జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అడివయ్య మాట్లాడుతూ.. దేశంలో తిండి లేక 10 కోట్ల మంది అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిందన్నారు. నిత్యావసర సరకుల ధరలు 300 శాతం పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురించేస్తున్నారని తెలిపారు.జీఎస్టీ తీసుకువచ్చి ప్రజలపై భారలు వేసి సంపన ్నలకు లక్షల కోట్ల రాయితీ ఇచ్చే హక్కు మోడీకి ఎక్కడిదాని ప్రశ్నించారు. పేదరికం తగ్గిందని చెపుతున్న మోడీ 81 కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణీ ఎందుకు చేయాల్సి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు 2014 వరకు 55లక్షల కోట్లు అప్పు చేస్తే, మోడీ పరిపాలించిన 10 ఏళ్ల కాలంలో 113లక్షల కోట్ల అప్పు చేశారని, మోడీ పుణ్యాన దేశంలో ప్రతి ఒక్కరి తలపై 1,02,000 రూపాయల అప్పు పడిందని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు.10 లక్షల ప్రాథమిక ఉప వైద్య కేంద్రాలు ఉండాల్సిన చోట కేవలం లక్ష నలభై ఆరు కేంద్రాలతో అందరికి వైద్యం ఎలా సాధ్యం అవుతు ందని ప్రశ్నించారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ 10 ఏండ్ల కాలంలో కేవలం 7వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చామని పార్లమెంట్లో ప్రకటించరని అన్నారు.రైల్వేలో ఉడవ డం, కడగడం లాంటి పనుల కోసం 35వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే 1.25కోట్ల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం 2011నుండి వికలాం గులకు 300 రూపాయలే పెన్షన్ ఇస్తుందని ధరల పెరుగుద లకు అనుగుణంగా పెన్షన్ 5000లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటి 2016 ఆర్ పి డి చట్టానికి కమిషనర్ ను నియమించలేదన్నారు. నేషనల్ ట్రస్ట్‌కు ఛైర్మన్ నియమి ంచలేదని, 9 నేషనల్ ఇన్స్టిట్యూట్‌ను 4 సంస్థలుగా విలీనం చేయాలని నిర్ణయం చేసిందన్నారు. వెంటనే ఈ నియామకాలను చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రూ.6000 పెన్షన్ వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంచకుంటే ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షురాలు యం జయలక్ష్మి, ఉపాధ్యక్షులు వి బాల రాజు, మనోజ్ కుమార్, సహాయ కార్యదర్శి సారా శ్రీకాంత్ గౌడ్, నవీన్ చారి, యం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గారూ..
మా సమస్యలను పరిష్కరించరూ..!



నేడు మండలంలో మంత్రి పొన్నం పర్యటన
నూతన ఏఎంసీ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం
నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో రాష్ట్ర రవాణ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పర్యటించనున్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ యందు ఏర్పాటుచేసిన నూతన ఏఎంసీ పాలకవర్గం సభ్యుల ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి హజరవ్వనున్నారని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి తెలిపారు.మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారించేల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

మండలంలో నెలకొన్న సమస్యలు..

- మండల కేంద్రం నుండి పోతారం క్రాస్ రోడ్డు,కల్లేపల్లి రోడ్డు,అర్థాతరంగా నిలిచి గుంతలమయమైన బేగంపేట రోడ్డు,బేగంపేట నుండి వీరాపూర్,బేగంపేట నుండి వడ్లూర్,వడ్లూర్ గ్రామంలో ప్రధాన రోడ్డు..
- అస్తవ్యస్థంగా మారిన పారిశుధ్యం..
- దాచారం గ్రామంలో 124 సర్వే నంబర్ యందు భూములు కోల్పోయిన అర్హులకు పరిహారం..
- లద్దబండ ముంపు బాధితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ..
- సర్పంచుల అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపులు..
- ఎన్నికల ప్రచారంలో మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామన్న అప్పటి టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ..

సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని
కలెక్టరేట్ ముందు ధర్నా
నవతెలంగాణ-సంగారెడ్డి



సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేస్తూ, వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం (జేఏసీ) సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐబి నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషాద్రి, ఉమాదేవి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 13న హనుమకొండలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షలో 19, 652 మంది మంది కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్నారు అని అన్నారు. 2006 నుంచి వివిధ హెూదాలో జిల్లా స్థాయిలో ఏపీవో, సిస్టం అనలిస్టు, టెక్నికల్ పర్సన్స్, ఆపరేటర్స్, డిఎల్ఎంటి, మెసెంజర్, మండల స్థాయిలో ఎంఐఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్స్, ఐఆర్పిఎస్, మెసెంజర్, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ (సీఆర్పీలు), పాఠశాల స్థాయిలో పార్ట్ టైం ఇన్స్టక్టర్స్, కేజీబీవీ, యుఆర్ఎస్ లలో స్పెషల్ ఆఫీసర్స్, పిజిసిఆర్టి లు, సిఆర్టి లు, పి టీలు, ఏఎస్ఎం, అకౌంటెంట్, క్రాఫ్ట్ అండ్ కంప్యూటర్ ఇన్స్టక్టర్, వాచ్ మెన్, వంట చేసే సిబ్బంది(కుక్ లు), స్కావెంజర్స్ కాంట్రాక్టు పద్ధతిన రోస్టర్ మెరిట్ రోల్ ఆఫ్ రిజర్వేషన్ జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్ గా ఉన్న కమిటీని ఇంటర్వ్యూలలో కనపర్చిన ప్రతిపాదనంగా కాంట్రాక్టు పద్ధతిన వీరిని ఎంపిక చేశారని తెలిపారు. గత 18 సంవత్సరాలుగా ఒప్పంద ఉద్యోగులుగా విద్యాశాఖలో అంకితభావంతో విద్యార్థుల భావితరానికి బంగారు బాటలు వేసేందుకు చేస్తున్న సేవలను ఏనాడు ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు అని అన్నారు. ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వివిధ విభాగాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ఉద్యోగ భద్రత కల్పించాలి
కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
నవతెలంగాణ-సంగారెడ్డి

వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నగేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఐకేపి వీవోఏలకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వేతనాలు ఇవ్వాలన్నారు. వీవోఏలను సెర్ప్ ఉద్యో గులుగా గుర్తించి.. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పది లక్షల సాధారణ బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అర్హులైన వీఓఏలకు పదోన్నతి కల్పించాలన్నారు. అనంతరం సీఐటీ యూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లాగ కాకుండా ఈ ప్రభుత్వమైనా ఇచ్చిన మాటకు కట్టుబడి 18 వేల మంది ఐకేపీ వీవోఎల జీవితాల్లో వెలు గులు నింపాలన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం గ్రామ సంఘాల నుంచి రూ.3000 ఇవ్వాలన్నారు. సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని.. ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీవోఏల జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ముస్తఫా, కోశాధికారి మల్లన్న, ఉపా ధ్యక్షులు అనిత, మాధవి, ఆంజనేయులు, విజయ, భాగ్య లక్ష్మి, నరేందర్, అన్వర్, సోషల్ మీడియా కన్వీనర్ నాగేం దర్, వీవోఏలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సంగారెడ్డి
గురువారం | 29 ఆగస్టు 2024 | www.navatelangana.com

సమాజంలో గొప్ప పౌరులుగా తయారు కావాలి

నవతెలంగాణ-జోగిపేట



సమాజంలో గొప్ప పౌరులుగా తయారు కావాలని జోగిపేట ఎస్సై పాండు అన్నారు. జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చాలామంది చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని, డ్రగ్స్, గంజాయి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అమ్మాయిలకు ఎవరైనా ఆకతాయిలు ఇబ్బంది కలిగిస్తే పోలీస్ శాఖ దృష్టికి తెలియజేయాలని కోరారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఆన్లైన్లో మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు విట్టల్, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, మల్లేశం, గోవర్ధన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వస్త్రధారణ, వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని ఖానాపూర్(కె) గ్రామానికి చెందిన బాపల్లె భూమయ్య గారి మనుమండ్ల నూతన వస్త్రధారణ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ నూతన వస్త్రధారణ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే మండలంలోని మాసన్‌పల్లి గ్రామానికి చెందిన కొర్ల కృష్ణారెడ్డి కూతురి వివాహం మాసన్‌పల్లి ఎక్స్ రోడ్‌లోని వెంకటాద్రి ఫంక్షన్‌హాల్లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, టీచర్ బాలరాజు నాయకులు ప్రశాంత్‌సాగర్, వెంకట్, పండరి, అంజిరెడ్డి, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ గురుకులంలో 30న స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ 12, బైపీసీ 11, కాంస్ట్రక్షన్ టెక్నాలజీ ఒకేషనల్ 13కి గాను మిగిలిన సీట్ల ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు జరగనున్నట్టు కాలేజ్ ప్రిన్సిపాల్ లింగారెడ్డి తెలిపారు. ఈ నెల 30న ఉదయం 10 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని.. ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డీవోకు వినతి

నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలంలోని మామిడ్గి గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 68, 78లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లు చేస్తూ విక్రయిస్తున్నారని.. సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామ నాయకులు హర్ష జమ పటేల్ బుధవారం రోజున ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి నుంచి 33 ఫీట్ల ఉన్న రోడ్డును ఆక్రమించుకొని ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఫార్మా పరిశ్రమలపై ఎమ్మెస్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-జిన్నారం

వ్యర్థ రసాయనాలు విచ్చలవిడిగా వదులుతూ తీవ్రమైన నీటి కాలుష్యాన్ని కలిగిస్తున్న పరిశ్రమపై వెంటనే చర్యలకు తీసుకోవాలని గడ్డపోతారం, చెట్ల పోతారం గ్రామస్తులు నారబోయిన శ్రీనివాస్ బాలయ్య, సత్యనారాయణ, నాగరాజులు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్య కార్యదర్శి గుగులోతు రవి నాయక్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈనెల 24న కంపెనీకి ఇరువైపులా ఉన్న పైపుల ద్వారా కాలుష్యపు జలాలను వదులుతుండగా గ్రామస్తులు పట్టుకొని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం సభ్య కార్యదర్శికి విన్నవించినట్టు వారు చెప్పారు. పలుమార్లు పరిశ్రమ తీరుపై ఫిర్యాదులు చేసిన ఫలితం లేకపోయిందన్నారు. కాలుష్యానికి కారణమవుతున్న పరిశ్రమపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు వారు తెలిపారు.



కాలుష్య బాధిత కుటుంబానికి రూ.2 లక్షల సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని గడ్డపోతారం పారిశ్రామికవాడలో గల కిష్టయ్యపల్లి గ్రామానికి చెందిన సాయికిరణ్ కుటుంబానికి చెందిన 18 బర్రెలు (గేదెలు) కాలుష్య జలాలు తాగి మృత్యువాత పడిన విషయం విధితమే. కాగా బాధిత కుటుంబానికి పటాన్చెరు అసెంబ్లీ సెగ్మెంట్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ బొల్లారం కొలను బాల్‌రెడ్డి, ఆదర్శరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేష్ గౌడ్, గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి బృందం రెండు లక్షల రూపాయల సాయం అందించారు. ఈ మేరకు బుధవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కాలుష్య కారక పరిస్థితులపై వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొంట అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, సురేందర్ గౌడ్,జనార్ధన్, ఆంజనేయులు, ఖదీర్, ఆకుల నవీన్, భాషెట్టి రాజు,వేణు, వెంకటేష్,పెంటేష్, కుమార్, శ్రీధర్, పరమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, గణేష్, భీమ్ రావు,రావుల ఆంజనేయులు, ఆకుల కిరణ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌కార్డ్ లేని రైతులు ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-కల్హేర్

రేషన్‌కార్డు లేక రుణమాఫీ జరగని రైతులు తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు జిరాక్స్‌లు, కుటుంబ ధృవీకరణ పత్రం తీసుకోని ఏఈఓలను సంప్రదించాలని ఏడీఏ నూతన్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన కల్హేర్ రైతు వేదికలో రైతు భరోసా యాప్‌లో కుటుంబ సభ్యుల గ్రూపింగ్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏడీఏ నూతన్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ ఇప్పటివరకు రేషన్‌కార్డు లేక క్రాప్‌లోన్ రుణమాఫీ కాని రైతులు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సులు తీసుకొని స్థానిక గ్రామ ఏఈఓలను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు . కొంతమంది రైతులకు రుణ ఖాతాలో ఆధార్ కార్డులో పేర్లు వేరే వేరే ఉండి రుణమాఫీ కాని వారు ఏఈఓ దగ్గర దరఖాస్తు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సంతోష ,ప్రతిభ, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం రైతుల వివరాలు సేకరణ

నవతెలంగాణ-న్యాల్‌కల్



అర్హులైన రైతులకు రుణమాఫీ చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతు వివరాలు సేకరిస్తున్నట్టు న్యాల్‌కల్ మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ తెలిపారు. బుధవారం రేజింతల్, న్యాల్‌కల్ గ్రామాల్లో బుధవారం నేరుగా రైతుల వద్దకు వెళ్లి సమగ్ర వివరాలు సేకరించారు. లోన్‌ఖాతాలో ఆధార్ పేరు తప్పులు, బ్యాంకు లింకు లేకపోవడం, రేషన్ కార్డు లేకపోవడం వల్ల వివిధ కారణాలతో రుణ మాఫీ జరగలేదన్నారు. కాగా రుణమాఫీ కాని రైతుల కుటుంబ నిర్ధారణ చేసి ఆన్లైన్‌లో వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. 4 తేదీ వరకు 39 గ్రామాల్లో నేరుగా రైతుల నుంచి వివరాలు సేకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈవో సనిత్ రెడ్డి, రైతులు ఉన్నారు.

నిర్ణీత వ్యవధిలో మహిళా శక్తి లక్ష్యాలను నెరవేర్చాలి

- సెప్టెంబర్ మొదటి వారంలోగా 100శాతం అన్ని యూనిట్స్ గ్రౌండింగ్ కావాలి
- లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మహిళా శక్తి' కార్యక్రమంలోని 13 రకాల యూనిట్లను ఈనెల ఆఖరులోగా గ్రౌండింగ్ అయ్యేలా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు, డీపీఎంలు, ఏపీఎంలతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో భాగంగా స్కూల్ యూనిఫారమ్స్ కుట్టు పని, స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం 13 రకాల స్కీంలను తీసుకు వచ్చిందన్నారు. మదర్ పౌల్ట్రీ ఫార్మ్ యూనిట్ టార్గెట్ వచ్చేనెల మొదటి వారంలోగా ఇచ్చిన లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. డెయిరీ ఫాం, కుట్టుపని కేంద్రాలు, మొబైల్ చేపల విక్రయ కేంద్రాలు, వ్యవసాయ యంత్ర సామాగ్రి అద్దె యూనిట్లు, ఈవెంట్ మేనేజ్మెంట్ కేంద్రాలు, డెయిరీ ఫామ్‌లు లాంటి 13 రకాల యూనిట్లు ఈ నెలాఖరులో ఒక గ్రౌండ్ చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేని ఏపీఎంలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పీడీ, డీఆర్‌డీఓ అధికారిని ఆదేశించారు. వెంటనే జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు డీపీఎంలు, ఏపీఎంలు ప్రభుత్వరంగ బ్యాంకు అధికారులతో చర్చించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓను ఆదేశించారు. ఏపీఎంలు వున్నది, ఎస్‌హెచ్‌జి గ్రూపులకు రుణాలు మంజూరు ఇప్పించడానికేనన్నారు. బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకొని రుణాలు మంజూరు చేయించాలన్నారు. మహిళాశక్తి లోన్ల కోసం ఎవరు కలెక్టరేట్‌కు రాకుండా క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణాలు, గ్రామంలో ప్రతీ వార్డులో పారిశుధ్యం నిర్మూలనకు ముగ్గురు సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ నుంచి వార్డు స్పెషల్ ఆఫీసర్లు మెప్మా నుంచి రిసోర్స్ పర్సన్‌లు, వైద్య ఆరోగ్యశాఖ తరపు నుంచి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎస్‌హెచ్‌జి గ్రూపుల నుంచి మహిళా సభ్యులను ఈ కమిటీలు సభ్యులుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సభ్యులు పట్టణాలు, పల్లెల్లో వివిధ వార్డుల్లో ఇంటింటికి తిరిగి పారిశుధ్యంపై అవగాహనా కల్పించాలన్నారు. నీరు నిలవకుండా చూడడంతో పాటు ప్రతిరోజూ డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా మహిళాశక్తి యూనిట్ల గ్రౌండింగ్‌పై జిల్లా కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్డీఓ జ్యోతి, మెప్మా పీడీ గీత, జిల్లాలోని గ్రామాభివృద్ధి శాఖ డీపీఎంలు, ఏపీఎం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మరియమ్మ మృతదేహానికి సీపీఐ(ఎం) నాయకుల నివాళి

నవతెలంగాణ-కొండాపూర్

ప్రజానాట్యమండలి, సీపీఐ(ఎం) గంగారం గ్రామ పార్టీ నాయకులు మాచేపల్లి ఎల్లేష్ తల్లి మరియమ్మ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందింది. ఈ విషయం తెలిసి.. సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజ్, కార్యదర్శివర్గ సభ్యులు మాణిక్ బుధవారం ఆమె మృతదేహానికి నివాళులు అర్పించి, ఎల్లేష్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి అండదండగా పార్టీ ఉంటుం దని.. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి రాజయ్య, మండల నాయకులు బాబు రావు, కృష్ణ, సోలోమోన్, అర్జున్ తదితర పార్టీ సభ్యులు ఉన్నారు.

ఘనంగా ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-పటాన్‌చెరు

జిల్లా వ్యాప్తంగా స్కూల్స్ గేమ్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) మండల స్థాయి క్రీడోత్సవాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. విద్యార్థి స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచడానికి, ఉద్యోగాల్లో సైతం ఈ పోటీలు ఉపయోగపడతాయని పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా చెప్పారు.

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 68వ స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడోత్సవాలను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. క్రీడల ద్వారా శారీరకదారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగప డతాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మండల విద్యాధికారి రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఎస్.జి.ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గోసుద్దిన్, నాయకులు అఫ్జల్, ప్రమోద్ గౌడ్, వెంకటేష్, మల్లారెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, ఇమ్రాన్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. మండల కేంద్రంలోని శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ ప్రయివేటు పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఉమాదేవి హాజరై మాట్లాడుతూ.. తాము విద్యార్థి దశలో ఉన్నప్పుడు పాఠశాల ప్రాంగణం క్లీన్ అండ్ గ్రీన్ ఉండేదని.. క్రీడలు బాగా ఆడే వాళ్ళమని గుర్తు చేశారు. గత కొన్నేండ్లుగా విద్యా ర్థులకు క్రీడలు నిర్వహించకపోవడం వల్ల.. వారిలో క్రీడల పట్ల ఉత్సాహం తగ్గిపోయిందన్నారు. ఆ ఉద్దేశం తోనే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ జెమినీ ఎస్ఎస్ కుమారి, బొంతపల్లి ప్రధానోపాధ్యాయులు డి.రాంబాబు, గుమ్మడిదల ప్రధానోపాధ్యా యురాలు కే. సుబ్బలక్ష్మి, అన్నారం పాఠశాల ప్రధానోపాధ్యా యులు పౌలిన్య, కాను కుంట ప్రధానోపాధ్యాయురాలు విబి నీరజ, దోమడుగు ప్రధానోపాధ్యాయుడు టి.శ్రీనివాస్, అనం తారం ప్రధానోపా ధ్యాయులు కే.గోపాల్ కుమార్, ఎస్‌విహెచ్‌ఎస్ ప్రిన్సిపల్ చిమ్ముల లత జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

న్యాల్‌కల్ : హద్నూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హద్నూర్ ఎస్సై రామునాయుడు, మండల విద్యాధికారి మారుతి రాథోడ్ హాజరై పోటీలను ప్రారంభించారు. రెండ్రోజుల పాటు సాగనున్న పోటీల్లో భాగంగా బుధవారం మొదటిరోజు బాలికలకు కబడ్డీ, వాలీబాల్, కొక్కో ఆటలు నిర్వహించార. ఈ సందర్భంగా ఎస్ఐ, ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు రాజ్ కుమార్, అమృత్, సుధాకర్ రావు , పాండయ్య, అనంతరావు, సరస్వతి, పీడీలు విద్యార్థులు ఉన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాల పాఠశాల ప్రాంగణంలో రెండు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన జిన్నారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను ఎంపీడీవో అరుణ రెడ్డి, మండల విద్యాధికారి జెమినీ కుమారిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి మేలు చేస్తాయ న్నారు. విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రదర్శ నచే రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కుమారస్వామి జిన్నారం మాదారం వావిలాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమ్మంగి మృదుల, విజయ్, కవిత ఫిజికల్ డైరెక్టర్లు పవన్ రాజ్, రమేష్ రవి సంతోష్, శ్రీనివాస్, జిన్నారం గిరిజన గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



చౌటకూర్ : మండలంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరుగనున్న ఈ క్రీడల్లో అండర్ 14,17 బాలురు బాలికలు పాల్గొననున్నారు. మండల కేంద్రమైన చౌటకూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి ప్రారంభించారు. మొదటి రోజు అండర్ 14,17 బాలికలు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలు నిర్వహించారు. చౌటకూర్ లో జరిగిన క్రీడలకు సుల్తాన్‌పూర్, శివ్వంపేట, చౌటకూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సి.మోహన్ రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది, పీఈటీలు,పీడీలు పాల్గొన్నారు.









ఓవైపు మందుల కొరత.. మరోవైపు బడుల మూత

కాంగ్రెస్ ప్రభుత్వంలో పడకేసిన పాలన

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్రంలో 'ఓవైపు మందుల కొరత.. మరోవైపు బడుల మూత'.. పాలన మొత్తం అస్తవ్యస్తంగా మారిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాలన పడకేయడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు దొరకక రోగులు అవస్థలు పడుతుంటే, మరోవైపు ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తున్నదని మండపడ్డారు. వానాకాలం మొదలై నెలలు గడుస్తున్నా.. పారిశుధ్య నిర్వహణా చర్యలు తీసుకోకపోవడం వల్ల జిల్లాలోని పల్లెలు, పట్టణాల్లో దోమలు విజృంభిస్తున్నాయన్నారు. దాంతో ప్రజలు మలేరియా, డెంగీ వంటి సీజనల్ రోగాల భారిన పడి ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైద్య కోసం సర్కారు ఆసుపత్రులకు వెళ్తే అక్కడ మందులు లేకపోవడంతో సరైన వైద్యం అందటం లేదన్నారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ప్రాంతీయ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకుండా, విద్యావాలంటీర్లను నియమించకుండా చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలోని 1247 పాఠశాలల్లో 1,111 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే పాఠశాలల్లో విద్యాబోధన ఎలా సాగుతుందో పాలకులే సమాధానం చెప్పాలన్నారు. జిల్లా విద్యాధికారులు పాఠశాలలు సందర్శిస్తే సమస్యలు వెలుగు చూస్తాయన్నారు. రాజకీయాలు చేస్తూ రోజులు గడిపేయడం పక్కనబెడితే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ పెద్దలకు అర్థమవుతాయన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావాలంటీర్లను తక్షణమే నియమించి పిల్లలకు విద్యాబోధన జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీమాజీ చైర్మెన్ కాసాలా బుచ్చిరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ నరహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడికి శస్త్ర చికిత్స విజయవంతం

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్‌లో శతాధిక వృద్ధుడి కాలికి ఎస్3 షెడం కర్ అస్పత్రిలో విజయవంతంగా శస్త్ర చికిత్సను చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీం అనే 105 ఏండ్ల వృద్ధుడికి 80 ఏండ్ల వయస్సులో కాలు విరిగి పోయింది. అప్పుడు శస్త్ర చికిత్స చేసి, ఎముక విరిగిన స్థానంలో రాడ్ వేశారు. అయితే ఇటీవలే ఆ రాడ్, దానికి వేసిన స్క్రూలు బయటకు రావడంతో అతడు నడవడానికి తీవ్ర ఇబ్బంది పడ్డాడు. ఈ పరిస్థితుల్లో జహీరాబాద్ పట్టణంలోని ఎస్3 షెడంకర్ ఆస్పత్రి వైద్యులను అతడు సంప్రదించాడు. కాగా అతనికి ఒకవైపు వయో భారం మూలంగా తగినంత ఫిట్నెస్ లేకపో వడం, శరీరం సహకరించకపోవడం, మరోవైపు గుండె వ్యాధితో బాధపడుతుండడాన్ని ఆ పేషెంట్ బంధువులకు వివరించి.. ఆర్థోపెడిషన్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి ఎంఎస్ నేతృత్వంలో డాక్టర్ రాజశేఖర్ షెడంకర్, డాక్టర్ నితిన్‌లు సర్జరీ చేపట్టారు. బయటకు వచ్చిన పాత రాడ్, స్క్రూలను తొలగించారు. కాగా ఆ వృద్ధుడి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నదని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కరీం కుటుంబ సభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న గుర్రపు మచ్చేందర్

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మార్డి గ్రామానికి చెందిన గుర్రపు అంజయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ వేడుకలో గుర్రపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మెన్ గుర్రపు మచ్చుందర్ దంపతులు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ వీఆర్ఓ రాములు పటేల్, గుర్రపు



శ్రీనివాస్, కర్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ట్రెయినీ కలెక్టర్ తనిఖీలు

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని లింగంపల్లి వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను ట్రెయినీ కలెక్టర్ మనోజ్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలను కళాశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటగది నిర్వహణ మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవని పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని స్థానిక ప్రిన్సిపాల్ సురభి చైతన్య అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల విద్యాధికారి దశరథ్, కళాశాల ఏటీఎం రేఖా రాణి, డిప్యూటీ వార్డెన్ యాదయ్య తదితరులు ఉన్నారు.



అంతకు ముందు బుదేరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ డిజిటల్ తరగతులను పర్యవేక్షించారు. అక్కడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేశారు. పదో తరగతిలో విద్యార్థుల సామర్థ్యాలను వారు పరిశీలించారు.

పురాతన ఆలయాల పున్న:నిర్మాణం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామంలో స్థానిక ప్రజల భక్తుల సహకారంతో పురాతన అమ్మవారి ఆలయాన్ని పున:నిర్మాణం చేస్తున్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని.. పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఈ ఆలయాలు నిర్మిస్తున్నట్టు స్థానికులు తెలిపారు. కాగా ఈ ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకరించాలని బర్దిపూర్ ఆశ్రమంలో సిద్దేశ్వర మహారాజ్‌ను కోరారు. తమవంతుగా సహకారం తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో



భక్తులుశ్యామ్‌రావు,మోహన్‌రెడ్డి, జైపాల్ తదితరులున్నారు.

నిబంధనలు పాతర.. వైన్స్‌ల వద్ద జాతర

నిద్రమత్తులో ఎక్సైజ్ శాఖ

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిబంధనలు పాతరేసి.. విచ్చలవిడిగి మద్యం విక్రయాలు సాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వైన్స్ నడపాల్సి ఉండగా.. సంగారెడ్డి పరిధిలో ఉన్న అన్ని వైన్ షాపులు మాత్రం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నడుస్తున్నాయి. యథేచ్ఛగా అక్రమ వ్యాపారం జరుగుతున్నా.. ఎక్సైజ్ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. కాగా ఉదయం నుంచే మద్యం దొరుకుతుండడంతో.. రోజువారీ కూలీలు, కార్మికులు మద్యానికి బానిసై జీవితాలను పాడు చేసుకుంటున్నారు. లేచింది మొదలు.. పడుకునే వరకు మద్యం మత్తులోనే తూలుతున్నారు. దాంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు చితికిపోతున్నాయి. కూలీలు వారు సంపాదించిన దాంట్లో సగానికిపైగా మద్యానికే ఖర్చు చేస్తున్నారు. చిన్న ఉద్యోగుల పరిస్థితి కూడా ఇలాగే ఉంటున్నది. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారుల నియంత్రణ లేకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్‌షాప్ పర్మిట్ రూముకు గల దొడ్డి దారిన నుంచి ఉదయం, రాత్రిపూట మద్యం విక్రయిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ పనితీరు ఈ విధంగా ఉంటే మారుమూల గ్రామీణ ప్రాంతాలు ఏ విధంగా ఉంటుందో అర్థమవుతుందని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ నిద్రమత్తు వదిలి.. నిబంధనలు పాటించని వైన్ షాప్‌ల పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సంగారెడ్డి ఎక్సైజ్ సీఐ నజీర్ పాషా వివరణ కోరగా.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మద్యం షాపులకు అనుమతి ఉంది. నిబంధనలు అతిక్రమించినట్టు తన దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటానన్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని జిల్లా ఎస్పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు క్రీడల్లో రాణిస్తున్న తమ పిల్లలను ప్రోత్సహించాలని తెలిపారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రాణించిన మెదక్ జిల్లా పోలీస్ శాఖ హవేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న హెూం గార్డ్ వరప్రసాద్ జె. సురజ్‌ని జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫ్యూ ఛాంపియన్ షిప్ -2024 పోటీల్లో స్వర్ణ పతాకం సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ మహేందర్, మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఎస్.ఐ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గుడ్ షెఫర్డ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలను వాడకూడదన్నారు. విద్యార్థులు ఆన్లైన్ బెట్టింగులకు దూరంగా ఉండాలని వాటి వలన ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలన్నారు. బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వందన జ్యోతి, రవీందర్, స్టీవేన్, పిఇటి, రమేష్, హెడ్ కానిస్టేబుల్ సునీత, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల వివరాలు సేకరించిన వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ-నార్సింగి

మండలంలో వ్యవసాయ అధికారులు ఇంటింటికి వెళ్లి రైతుల వివరాలను సేకరించారు. మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ, దివ్యలు మండల కేంద్రానికి చెందిన బ్యాంకుల నుంచి పంట రుణాలు పొంది, పంట రుణ మాఫీ కోసం రిమార్కు ఉన్న రైతుల కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. అనంతరం ఆ వివరాలను రైతు భరోసా ఆప్ లో నమోదు చేశారు.

దళిత మోర్చా అధ్యక్షులుగా మహిపాల్



నవతెలంగాణ-కౌడిపల్లి

బీజేపీ మెదక్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షులుగా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామనికి చెందిన నిరుడి మహిపాల్‌ని జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ నియమించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మురళిధర్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్, జిల్లా కార్యదర్శి నాగరాజు, సంగారెడ్డి బీజేపీ జిల్లా ఉపధ్యక్షులు రాజమళరెడ్డి నాయకులు, కోల్చార, కౌడిపల్లి నర్సాపూర్, హత్నర, వెల్దుర్తి అధ్యక్షులు, రాకేష్ దయాకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, నాగప్రభూ గౌడ్, నర్సిములు, మెదక్ టౌన్ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి రాములు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజ్, రాంరెడ్డి, పాల్గొన్నారు

గణేష్ మండపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

- ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్



నవతెలంగాణ-నార్సింగి

వినాయక చవితి వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వహణ కొరకు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని, ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. మండపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరాన్నరు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించిన వారిపై చట్ట పరమైన, కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్

- దుర్గపతి కుటుంబానికి తోటి ఉద్యోగస్తుల సహాయం
- మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన ఎస్పీ



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ దుర్గపతి కుటుంబానికి అండగా ఉండటానికి జిల్లాలోని తోటి సిబ్బంది అంతా కలసి రూ.80 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ 80 వేలను జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్.మహేందర్‌లు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖ కుటుంబంలోని ఒకరిని కోల్పోయామని, వారికి అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. అలాగే శాఖాపరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్‌లు ధరించాలని కోరారు. దుర్గపతి ఉన్నతాధికారుల మన్ననలు పొంది ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నాడని, అతడి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల నిర్ధారణ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని బచ్చురాజ్ పల్లె గ్రామంలో రుణమాఫీలో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రారంభించామని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు తెలిపారు. ఇప్పటివరకు నిజాంపేట మండలంలో 272 కుటుంబ సభ్యులు నిర్ధారణ చేయాల్సిన రైతుల జాబితా రావడం జరిగిందన్నారు. దాని ప్రకారం వారి వివరాలు సేకరించి కుటుంబ సభ్యుల నిర్ధారణ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, కావేరి పాల్గొన్నారు.

పోచమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని పెండ్లి పోచమ్మ ఆలయ నిర్మాణానికి దుర్గామాత ఉత్సవ కమిటీ గ్రామ కులస్తుల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి, దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిద్ధరాంరెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రకాంత్ గౌడ్, కోశాధికారి బట్ట మహేష్, గ్రామస్తులు జీపి స్వామి, తిరుపతి, వినయ్ గౌడ్, పున్న వెంకటస్వామి, నాయిని వెంకటేశం, నరేందర్, మారుతి, పంజా మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ డీకే అరుణని కలిసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో వక్ఫ్ బోర్డ్ భూముల విషయమై బిజెపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎంపీ, జాతీయ వక్ఫ్ బోర్డు సభ్యులు డికె అరుణను స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ తూప్రాన్ పట్టణంలో 79 ఎకరాల వక్ఫ్ భూములు ఉన్నాయని, భూకబ్జా దారుల ఖబంద హస్తాల్లో ఉన్నాయని, వాటిని రక్షించాలని, వక్ఫ్ బోర్డు భూ బాధితులకు న్యాయం చేయాలని ఎంపీ డీకే అరుణను కోరారు. దీనికి స్పందించిన మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ త్వరలోనే తూప్రాన్ పట్టణానికి వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు సాయిబాబా గౌడ్, బీజేపీ ఓబిసి రాష్ట్ర మోర్చా నాయకులు ఠాగూర్ లక్ష్మణ్ సింగ్, సత్యం, తదితరులు ఉన్నారు.

ఆర్మీ జవాన్ కుటుంబానికి ఆర్థిక సాయం

- గజ్వేల్ మండలం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం.



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ గుండారం శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. బుధవారం ఆయన అంత్యక్రియలు స్వగ్రామంలో నిర్వహించారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గజ్వేల్ మండల కురుమ సంఘం నాయకులు రూ.5 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కుమ్మర ముద్దుబిడ్డ గుండారం నాగయ్య పెద్ద కొడుకు గుండారం శ్రీనివాస్ గారు దేశ రక్షణ కోసం ఆర్మీలో చేరి వీరమరణం పొందారన్నారు. 17 ఏళ్ల శత్రువులను ఎదిరించి, డిపార్ట్మెంట్ లో మంచి పేరు తెచ్చుకొని ఆర్మీ అవల్దార్ పనిచేయడం జరిగిందన్నారు. అనారోగ్యం తో బాధపడుతూ నిన్న పూణేలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ గజ్వేల్ మండలం కుమ్మర సంఘం వారు వారి ఫ్యామిలీని పరామర్శించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గజ్వేల్ మండల కమిటీ తరపున రూ. 5 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.

విద్యుత్ పోరాట అమరవీరులకు ఘన నివాళులు

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు సంతోష్



నవతెలంగాణ-మెదక్ టౌన్

హైదరాబాదులోని బషీర్ బాగ్ వద్ద విద్యుత్తు కోసం పోరాటంలో పాల్గొని అమరులైన అమరవీరుల స్పూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు సంతోష్ పిలుపునిచ్చారు. హైదరాబాదు బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి కేవల్ కిషన్ భవన్‌లో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు తలొగ్గి 2000 సంత్సరంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజలపై విద్యుత్ భారాలు మోపాడని ఈ బారాలకు వ్యతిరేకంగా సీఐటీయూ, సీపీఐ(ఎం)తో పాటు ఇతర వామపక్ష పార్టీల అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జరిపించిన కాల్పుల్లో విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి ముగ్గురు ప్రాణాలు అర్పించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రజలపై దొంగచాటుగా కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ భారాలు మోపిందని అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఉచిత 200 యూనిట్లు కరెంటు ఇవ్వకుండా ప్రజలను తప్పుడు దారిన పడేస్తుందన్నారు. మరొక వైపు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతాంగం వాడుకునే వ్యవసాయ బావులకు మీటర్లు పెట్టుటకు రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతరేక విధానాలపై విద్యుత్ పోరాట అమరుల త్యాగం స్పూర్తిగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) నాయకులు అజయ్, సత్యం, భానుచందర్, సిద్ధూ, ప్రవీణ్ పాల్గొన్నారు.

అవినీతి లేని సుపరిపాలన అందిస్తాం

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ ప్రజలకు అవినీతి లేని సుపరిపాలన అందిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బొంది రవీందర్ గౌడ్ చైర్మెన్‌గా ఉన్నప్పుడే డిసెంబర్ 2020లోనే పెంచిన పన్నులను ప్రస్తుతం మున్సిపల్ అధికారులు వసూలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, ధర్నాల పేరిట ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ప్రజల పక్షాన నిలబడే నాయకులైతే బహిరంగ చర్చకు సిద్ధం కావాలన్నారు. గతంలో తూప్రాన్ పట్టణంలో కొత్తగా నిర్మాణాలు చేపట్టే వారి దగ్గర పర్మిషన్ల పేరుట డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. కొలతల పేరు చెప్పి, వ్యక్తిగత ఏజెంట్ల ద్వారా అధిక పన్నులు వసూలు చేశారన్నారు. రవీందర్ గౌడ్ హయంలోనే తూప్రాన్‌లో అడ్డగోలుగా ఎక్కడపడితే అక్కడ అవినీతిమయంతో పన్నుల వసూలు జరిగిందన్నారు. అవినీతి పాలనగా ముద్రపడిందని ఘాటు విమర్శలు చేశారు. రవీందర్ గౌడ్‌పై అవిశ్వాసం పెట్టిన రోజు ఆయన సొంత గ్రామం పడాలపల్లి పటాకులు కాల్చారన్నారు. గత కౌన్సిల్ సమావేశంలో పెరిగిన పన్నులను తగ్గిస్తామని, తగ్గించేలా చర్యలు చేపట్టాలని కౌన్సిల్ సమావేశం తీర్మానించిన విషయం తెలియదా అని ఎద్దేవా చేశారు. తాము ప్రజల తరపున కొట్లాడుతామని ప్రజల పక్షాన ఉంటామని తెలియజేశారు.



ఖజానా ఖాళీ చేసిన మున్సిపల్ మాజీ చైర్మెన్

వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్

వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మెన్ మున్సిపల్‌లోని 16 వార్డుల్లో ఎక్కడ అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు వచ్చి వివరించాలని డిమాండ్ చేశారు. అనుకూలమైన కొన్ని వార్డులకి మాత్రమే అభివృద్ధిని పరిమితం చేశారని విమర్శించారు. మున్సిపాలిటీలో ఖజానా ఖాళీ చేసిన ఘనత మాజీ మున్సిపల్ చైర్మన్ గా రవీందర్ గౌడ్‌కే చెందుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు రాముని శ్రీశైలం గౌడ్, రవీంద్ర గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రఘుపతి, లక్ష్మీబాయి నర్సోజీ, బానోతు రాజు, కాంగ్రెస్ నాయకులు నాగరాజుగౌడ్, బజారు విశ్వరాజ్, సిద్ధిరాములు గౌడ్, సర్గల నర్సింగరావు, ఉమర్, అనిల్, సాయి కుమార్, గౌతమ్ గౌడ్, గుర్రం రాములు, నర్సింగరావు, స్వామి, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం నర్సింలు, దుర్గం నగేష్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తూకంలో రైతులకు ఎలాంటి నష్టం జరగవద్దు

- ప్రభుత్వ ప్రతి పథకం లబ్ధిదారులకు అందేలా చూడాలి
- ఎంపీ రఘునందన్ రావు
- ధాన్యం తూకం విషయంలో మహిళా సంఘాల వారికి శిక్షణ ఇవ్వాలి
- అధికారులు ఫీల్డ్ విజిట్ చేయండి
- మొక్కలు నాటేటప్పుడు జాగ్రత్తలు పాటించండి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి
- పూర్తి సమాచారం లేదు సార్ కొత్తగా వచ్చాను అధికారుల జవాబు
- కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ధిపై కో ఆర్డినేషన్ మరియు మానిటరింగ్ సమావేశం (దిశ)





నవతెలంగాణ - సిద్దిపేట, సిద్దిపేట కలెక్టరేట్

వరి ధాన్యం తూకం వేసినప్పుడు కొన్ని ప్రాంతాలలో 44 కిలోలు, కొన్ని ప్రాంతాలలో 42 కిలోలు తూకం వేస్తున్నారని, దీంతో రైతులు నష్టపోయి రైస్ మిల్లుల యజమానులు లబ్ధి పొందుతున్నారని, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా జిల్లావ్యాప్తంగా ఒకే విధంగా తూకం జరిగే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇవ్వాలని ఎంపీ రఘునందన్ రావు అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డిస్ట్రిక్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లులో ధాన్యం నిలువలు ఉన్నాయని, రైస్ మిల్లులకు ఎంత ధాన్యం ఇచ్చాము, ఎంత తిరిగి వారు బియ్యం ఇచ్చారు అనే అంశంపై రైస్ మిల్లులను తనిఖీ చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి సూచించారు. యంజీయస్ఆర్ఈజీయస్ పథకం ద్వారా సిద్దిపేట జిల్లాలో 80 నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు పూర్తవ్వగా, చివరి దశలో ఉన్న నిర్మాణ పనులను సెప్టెంబర్, 19 కల్లా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన ప్రతి చోట ఆపథకం పేరు, నిధులు తదితర వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయించాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో తూకం విషయంలో ఇబ్బందులకు తలెత్తకుండా ఐకెపి, స్వయం సహాయక సంఘాలకుస్పష్టమైన అవగాహన కల్పించే శిక్షణ ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోఇప్పటి వరకు 74 శాతం సీఎంఆర్ పూర్తయిందని, సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లుల పై తనిఖీలుచేపట్టి జరిగిన కొనుగోలు ప్రకారం ధాన్యం వివరాలు తెలుసుకోవడం తో పాటు తగిన చర్యలు తీసుకోవాలనిఅన్నారు. జిల్లాలో డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అన్ని ఆరోగ్య కేంద్రాల్లోఅవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో అవకాడో, డ్రాగన్ ఫ్రూట్ సాగు పై రైతులకు అవగాహనను కల్పించి లాభదాయకమైన సాగు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటేటప్పుడు విద్యుత్ వైర్ల కింద పెద్దగా పెరిగే మొక్కలు కాకుండా, తక్కువ ఎత్తులో పెరిగే మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని, కోతులు ఊర్లలోకి రాకుండా అడవుల్లో పండ్ల మొక్కలను పెంచాలని అన్నారు. సదరం క్యాంప్ నిర్వహణ గురించి సమాచారం ప్రజలకు చేరేలా టాంటాం నిర్వహించాలని, అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్ కే నిర్మాణ పనులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంపీ వివిధ శాఖల అధికారులను అడిగిన ప్రశ్నలకు, మా వద్ద పూర్తి సమాచారం లేదని, మేము కొత్తగా వచ్చామని జిల్లా అధికారులు తెలపడంతో, పూర్తి సమాచారంతో రావాలని ఎంపీ సూచించారు. అధికారులు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేయాలని అప్పుడే పూర్తి సమాచారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనుచౌదరి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

తెలుగుభాషకు పట్టంగట్టిన చిరస్మరణీయుడు గిడుగు



నవతెలంగాణ-చేర్యాల

తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు, వ్యవహారిక భాషోద్యమ మూలపురుషుడు, బహుభాషావేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, శాసన పరిశోధకుడు, తెలుగుభాషకు గొడుగు గిడుగురామమూర్తి ఆగష్టు 29, 1863 శ్రీకాకులం జిల్లా పర్వతాలపేటలో జన్మించారు. 1880లో పర్లాకిమిడిలో ఉపాధ్యాయుడిగా జీవితం మొదలు పెట్టి 1911వరకు విద్యాభివృద్ధికై కృషి చేసాడు. భారతదేశ విద్యావిధానంలో భాషల గురించి బ్రిటీషు ప్రభుత్వం అనేక చర్చలు జరుపగా 1899 నుంచి 1905 వరకు భారతదేశంలో వైస్రాయిగా పనిచేసిన లార్డ్ కర్జన్ విద్యకు సంబంధించి ఎన్నో సంస్కరణలు చేయగా ఆ నేపథ్యంలో తెలుగు భాషకై ఎంతో శ్రమించిన గిడుగు "స్వభాష స్వగృహం" వంటిదాని వ్యవహారిక భాష గొప్పదనాన్ని తెలియజేసారు. వ్యవహారిక భాషకు పుస్తక భాషకు గల తేడా వల్ల విద్యావిధానానికి జరిగే అన్యాయం అతనిని వేధించగా భాషా శాస్త్రంలోనూ, ధ్వని శాస్త్రంలోనూ ఆయన చేసిన కృషికి గొప్ప భాషావేత్తయనీ, కాలం కన్నా ముందున్న భాషావేత్తయని అంతర్జాతీయ లింగ్విస్టుల ప్రశంసలందుకున్నారు. 1906లో విశాఖపట్టణానికి పర్యవేక్షణాధికారిగా వచ్చిన యేట్స్ ఆలోచనలు గిడుగుని శిష్ట వ్యవహారికం వైపు నడిపాయి. అప్పటిదాకా పుస్తకాలూ, పరీక్షలూ అన్నీ కృతక గ్రాంథికంలో ఉండగా వాటి స్థానంలో వ్యవహారిక భాషను ప్రవేశపెట్టాలని గిడుగు వాదించారు. గురజాడ, గిడుగు, శ్రీనివాస అయ్యంగారు, యేట్సు దొర ల కృషి వ్యవహారిక భాషోద్యమానికి పురుడుపోసింది. ప్రధాన గిరిజన ప్రాంతమైన పర్లాకిమిడి సవరల స్థితిగతులను చూసి వారి అభ్యున్నతికై 1892లో గిడుగు సవర భాష నేర్చుకొని వారికై ఒక పాఠశాలను తెరిచి విద్యాభివృద్ధికై 1894లో ఒక మెమొరాండంను ఆనాటి మద్రాసు గవర్నర్‌కు నివేదించగా 1913 నాడు మద్రాసు ప్రభుత్వం వారు "రావు బహుదూర్ " అని బిరుదునిచ్చారు.

1906 నుంచి1940 వరకు తెలుగుభాషకై కృషిచేసిన గిడుగు ప్రామాణికమైన భాష జీవరహితమైనదని నిరూపిస్తూ "బాలకవి శరణ్యం" "ఆంధ్ర పండితుల భిషక్కుల భాషా భేషజము" "గద్యచింతామణి" వంటి రచనలు చేసి వాటి ఆధారంగా 1912లో " ఏ మెమోరాండం ఆఫ్ మాడర్న్ తెలుగు" ను ప్రభుత్వానికందించారు. 1919- 20 మధ్య వ్యవహారిక భాషోద్యమ ప్రచారం కొరకు "తెలుగు" అనే మాసపత్రిక ప్రారంభించి శాస్త్రీయ వ్యాసాలతో అవిశ్రాంతంగా పోరాటం సాగించగా ఆ పత్రిక ఒక యేడాది మాత్రమే నడిచినా చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, తల్లావఝుల శివశంకరశాస్త్రి, కందుకూరి వీరేశలింగం, పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి వంటివారు వ్యవహారిక భాషకే ప్రాధాన్యతనిచ్చారు. మద్రాసులో జయంతి రామయ్య పంతులు అధ్యక్షతన "ఆంధ్ర సాహిత్య పరిషత్తు" ఏర్పడగా వావిలికొలను సుబ్బారావు, వేదం వేంకటరాయ శాస్త్రి గ్రాంథిక భాషకు ప్రాధాన్యత నిచ్చి ఉద్యమం చేసారు. 1925 తణుకులో ఆంధ్ర సాహిత్య పరిషత్తులో వ్యవహారిక భాష గురించి అనర్గళంగా ప్రసంగించగా సాహితీ సమితి, నవ్య సాహిత్య పరిషత్తు మొదలైన సంస్థలు గిడుగు వాదాన్ని బలపరిచాయి. 1919 ఫిబ్రవరి 28న రాజమహేంద్రవరంలో కందుకూరి అధ్యక్షతన గిడుగు కార్యదర్శిగా " వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజం " స్థాపించగా 1933లో గిడుగురామమూర్తి సప్తతి మహోత్సవాన్ని ఆయన అభిమానులు, శిష్యులు రాజమహేంద్రవరంలో గొప్పగా జరిపారు. 1924లో ఆంధ్రసాహిత్య పరిషత్తు అధికారికంగా నిషేధాన్ని ఎత్తివేయగా 1936లో శిష్టవ్యవహారికాన్ని ప్రోత్సహించే " ప్రతిభ " పత్రిక ప్రచురించగా, 1937లో తాపి ధర్మారావు సంపాదకత్వంలో " జనవాణి " పత్రిక వాడుక భాషలో వార్తలకు సంపాదకుయాలకు శ్రీకారం చుట్టింది. గిడుగు జీవితకాలం పాటు చేసిన కృషిని రచనలని కీర్తిశేషులు వేదగిరి రాంబాబు చొరవవల్ల తెలుగు అకాడమీ 2014, 2016 లో రెండు పెద్ద సంపుటాలు వెలువరించింది .గిడుగు శిష్యురాలు మిస్ మంత్రో " భారతదేశంలోని ఉదాత్తతకీ,సౌందర్యానికీ సంపూర్ణ ప్రతినిధి గిడుగు" అని చాటిచెప్పగా 1934లో ప్రభుత్వం" కైజర్ ఎ హింద్ " బిరుదుతో 1913లో "రావు సాహెబ్" 1938లో ఆంధ్రవిశ్వకళాపరిషత్తు"- కళాప్రపూర్ణ"తో గౌరవించింది. గ్రాంథిక భాష గ్రంథాలలో కనబడేదే కానీ వినబడేది కాదు అని "విజ్ఞాన సముపార్జనకు వ్యవహారిక భాషే ఉత్తమం" అంటూ "జీవద్భాషకు నియమకారుడు రచయితే కాని, లాక్షణికుడు, వ్యాకరణకర్త కాడన్న గిడుగు మాటలు అక్షరసత్యం కాగా అహరహం తెలుగు భాషకై కృషిచేసి తన సర్వస్వాన్ని అర్పించిన ఆ మహోన్నత మూర్తి జన్మదినాన్ని " తెలుగుభాషా దినోత్సవంగా " నిర్వహించుకోవడం తెలుగువారిగా మనకర్తవ్యం.

-అడ్డగూడి ఉమాదేవి -తెలుగు అధ్యాపకురాలు

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని పాత హనుమాన్ ఆలయంలో పురోహితులు శ్రీ వాస్తవ చార్యులు ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడి పైకప్పు నూతనంగా నిర్మించిన సందర్భంగా కళాశారధన, గణపతి పూజ, పుణ్యావాచనం,కలశ స్థాపన,దీపారాధన పూజలు చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

భూమి కొలతల ప్రకారమే పన్నులు వసూలు చేస్తాం

- కమిషనర్ ఖాజా మొయినుద్దీన్



నవతెలంగాణ-తూప్రాన్

గత ప్రభుత్వం డిసెంబర్ 2020లోనే పన్నులు పెంచిందని, అప్పటి జీవో ప్రకారమే ప్రస్తుతం తూప్రాన్ మున్సిపల్‌లో పన్నులు వసూలు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహి నుద్దీన్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో భువన్ అప్ ద్వారా కొలతల ప్రకారమే పన్ను లు వసూలు చేస్తామన్నారు. మున్సిపల్ పరిధిలోని భవనాలకు కొలతలు చేసిన చదరపు గజాల ప్రకారం పన్నులు కట్టవలసి ఉంటుందన్నారు. అంతేగాని మున్సిపల్ పరిధిలో ప్రస్తుతానికి ఎలాంటి పన్నులు పెంచలేదన్నారు. తూప్రాన్‌లో అధిక పన్నులు అధికంగా పనులు పెరిగాయని మాజీ మున్సిపల్ చైర్మెన్ బొంది రవీందర్ గౌడ్ చేసిన ఆరోపణలు సరికావన్నారు. మాజీ చైర్మెన్ ఫంక్షన్ హాల్‌కు గత 20 సంవత్సరాల నుంచి ఇప్పటివరకు మున్సిపల్ కార్యాలయంలో ఎలాంటి పన్నులు చెల్లించలేదన్నారు. దీనిపై విచారణ చేసి నోటీసులు అందజేస్తామని కమిషనర్ ఖాజా మోహినుద్దీన్ తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఉన్న గ్రామాలలో, పట్టణంలో భూముల మార్కెట్ విలువను బట్టి వేరువేరుగా పన్నులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంగాని, మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణలు గాని పన్నులు పెంచలేదన్నారు. గత ప్రభుత్వ జీవోల ప్రకారమే ప్రస్తుతానికి కొలతలు చేసి మున్సిపాలిటిలో పన్నులు వసూలు చేస్తున్నామన్నారు. ఇందులో ఎవరి ప్రమేయం లేదని స్పష్టం చేశారు.

పోలీసులు గ్రామాల్లో ప్రజల మధ్యలో ఉండాలి

- జిల్లాలో దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు అధికం
- ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

పోలీసులు గ్రామాల్లో ప్రజల మధ్యలో ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐలకు సూచించారు. ముఖ్యంగా ఆదివారం సెలవు దినాల్లో జాతీయ రహదారిపై ఎక్కువ వాహనాలు తిరుగుతూ, మద్యం తాగి నడపడం వల్ల అతివేగం ,అజాగ్రత్త వల్ల ప్రమాదాలు జరిగి మృతి చెందుతున్నారని తెలిపారు. ఏడుపాయలలో ప్రమాదవశాత్తు సంవత్సరంలో ఇద్దరు లేక ముగ్గురు నదిలో స్నానంకు వెళ్లి మృతి చెందుతున్నారని తెలిపారు. ప్రతి ఎస్సై నెలకు 6 గ్రామాలు తిరిగి ప్రజల వద్దకు వెళ్లి దొంగతనాలు ఇతర విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల వద్దకు ప్రజలు కాకుండా ప్రజల వద్దకు కూడా పోలీసులు వెళ్లి అవగాహన కల్పించినప్పుడే బాగుంటుందన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలు శాంతియుతంగా ఉండేలా చూడాలన్నారు. పాత నేరస్తుల వివరాలను సేకరించి నమోదు చేయాలన్నారు. జాతీయ రహదారిపై ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయో వాటిని గుర్తించి వాటిపై రికార్డు తయారుచేసి పై అధికారులకు నివేదించాలన్నారు. గత సంవత్సరం నుంచి రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరగడంతో పాటు దొంగతనాలు ఎక్కువ అయ్యాయని వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులు తనిఖీ చేశారు. ఆయన వెంట తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

కవితక్కకు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ నేత చెప్యాల రాజేశ్వర్ రావు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

కాంగ్రెస్ బీజేపీలు ఎన్ని కక్షపూరిత చర్యలకు పాల్పడిన మాజీ సీఎం కేసీఆర్ బిడ్డ కడిగిన ముత్యంలా బయటకు వచ్చిందని, ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు చెప్యాల రాజేశ్వర్ రావు(రాజు రావు)అన్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్ ఉమామహేశ్వర కాలనీలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బీజేపీల ఈ అక్రమ కేసులు ఉద్యమ నాయకులు కేసీఆర్ బిడ్డ పైన పనికిరావని మండిపడ్డారు. అక్రమ కేసులతో 165 రోజులు వేధించడం జరిగిందని పేర్కొన్నారు. అక్రమంగా నిర్బంధించిన ఒత్తిడి లెన్నో ఎదురైనా మొక్కవోని ధైర్యంతో కొట్లాడి నిలిచిన ధైర్య శాలి మన కవితక్కని కొనియాడారు. మన కవితక్క కాంగ్రెస్ నాయకుల బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం అని బీజేపీ నాయకులు కాంగ్రెస్లో విలీనం అని అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి అక్రమ కేసులకు బీఆర్ఎస్ నాయకులు భయపడేది లేదు అని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎల్లా వెంకటేష్, రాచకొండ సాయి మహేష్, కాటుకళ్యాణ్, కె రాజు, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

వివాహ వేడుకల్లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి నూతన వదువరులను ఆశీర్వదించారు. బుధవారం మండలం లోని లింగాపూర్ గ్రామానికి చెందిన మంగా కుమారుడు సాయి వివాహానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీని వాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గాంధారి నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో భవనాలను తొలగించాలి

బీజేపీ చేర్యాల మండల అధ్యక్షుడు కాశెట్టి పాండు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు, కుడి చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల్లో అక్రమంగా నిర్మించిన భవనాలను తొలగించాలని బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు కాశెట్టి పాండు ప్రభుత్వాన్ని కోరారు. అక్రమంగా నిర్మించిన భవనాలను తొలగించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ మేనేజర్ జె.ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో అక్రమంగా వెంచర్ చేసి చెరువు లేకుండా చేసి భవనాలు, ఫంక్షన్ హాల్‌లు, దుకాణ సముదాయాలు నిర్మించిన వాటిని వెంటనే తొలగించి, నిర్మించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు తౌటి బాలరాజు, వడ్లకొండ సంజీవులు, సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు పాల్గొన్నారు

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గత ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ శక్తులను వెంటనే ఇవ్వాలని పేదింటి మహిళల కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పేదింటి మహిళల వివాహం కొరకు అందజేస్తున్న కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. లక్ష 16 తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో చెక్కులు వచ్చి ఉన్నాయని కానీ కుటుంబాలకు పంపిణీ చేయడం లేదని అన్నారు. ఆధునిక సమాజంలో అప్పులు చేసి పెళ్లి చేస్తున్న పరిస్థితుల్లో కుటుంబాలకు అండగా ఉంటున్నటువంటి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాల ప్రభుత్వం చెక్కులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఆ చెక్కులు ఇవ్వడం ద్వారా మహిళల కుటుంబాలకు అప్పుల భారం తగ్గుతుందని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు రంగారెడ్డి, బండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

పెయ్య దూడల ఉత్పత్తి పథకంపై అవగాహన

- పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ రమేష్ బాబు




నవతెలంగాణ-గజ్వేల్

పెయ్య (ఆడ) దూడల ఉత్పత్తి పథకంపై ఈనెల 29వ తేదీ గురువారం గోపాల మిత్రలు, పశువైద్య సిబ్బందికి అవగాహన కల్పించనున్నట్లు పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాల ఆవరణలో ఈ సదస్సు నిర్వహించనుండగా, పశు గణాభివృద్ధి సంస్థ, జిల్లా కార్యనిర్వహణాధికారి డాక్టర్ రాంజీ హాజరు కానున్నట్లు స్పష్టం చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టగా, కృత్రిమ గర్భధారణ ద్వారా కేవలం ఆడ దూడల ఉత్పత్తి తోనే రైతులకు ప్రయోజనం ఉంటుందన్న లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ ఫలితంగా మగ సంతతి ఉత్పత్తితో అన్నదాతలకు ప్రయోజనం ఉండదని, దీనిని దృష్టిలో పెట్టుకొని సెక్స్ సార్టెడ్ సేమన్ తో కృత్రిమ గర్భధారణ జరిపి ఆడ లేగ దూడల ఉత్పత్తికి కృషి చేస్తున్నట్లు వివరించారు.

రుణమాఫీ కానీ రైతుల వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు

- మండల వ్యవసాయ అధికారి బి. రామకృష్ణ


నవతెలంగాణ-మద్దూరు



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసే రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు పేర్లను రేషన్ కార్డు లేని వారు పేర్లను ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నట్లు ఏవో రామకృష్ణ బుధవారం విలేకరులకు తెలిపారు. మద్దూరు మండల కేంద్రంలో ఏఈఓ రాకేష్‌తో కలిసి రేషన్ కార్డు లేనివారి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఓ రామకృష్ణ మాట్లాడుతూ పంట రుణాలు రెండు లక్షల లోపు బకాయిలు ఉన్న రైతులు కుటుంబ నిర్ధారణ, రుణమాఫీ జరగని 408 మంది రైతులను గుర్తించడం జరిగింది తెలిపారు. వీరందరి కుటుంబ వివరాలు సేకరించి ఇంటింటి సర్వే చేసి ప్రత్యేక యాప్‌లో వీరి వివరాలు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఇంటింటికి సర్వే కి వచ్చినప్పుడు ఆ కుటుంబంలో సంబంధించిన వివరాలు ఆధార్ కార్డు నెంబర్‌ల వివరాలు కుటుంబ సభ్యుల నిర్ధారణ ధ్రువీకరణ పత్రం సమర్పించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి


నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు అనుమతి తప్పనిసరి గా తీసుకోవాలని రాజగోపాల్ పేట ఎస్ఐ ఎం.డి.అసీఫ్ తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ మధు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 6 వరకు ఆన్ లైన్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లేదా ఎస్ఐ నుంచి సమాచారం తెలుసుకోగలరన్నారు. వినాయకుని నిలబెట్టేవారు పాటించాల్సిన నిబంధనలు పోలీస్ పర్మిషన్ తప్పనిసరి, కరెంట్ కనెక్షన్ కోసం డీడీ అవసరం, విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దని, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని రాత్రి 10 దాటిన తర్వాత మైకులు ఆఫ్ చేయాలన్నారు. సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలని, ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలని, పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని చెప్పారు. ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో భిన్నత్వంలో ఏకత్వం లాగా పండుగ నిర్వహించుకోవాలని సూచించారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగ అధిపతి డాక్టర్ బాలచంద్రన్ ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి బి కస్తూరిబాయ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో "ఆర్థిక అక్షరాస్యత "అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్‌ను కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి డాక్టర్ బాలచంద్రం విద్యార్థులకు స్టాక్ మార్కెట్‌లకు సంబంధించి కొన్ని ముఖ్య విషయాలను వివరించారు. ఫైనాన్షియల్‌గా విద్యార్థులకు ఉన్నటువంటి ఉన్నత విద్య అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు తెలియజేస్తూ స్వయం ఉపాధి వ్యవస్థాపన అవకాశాలను కూడా అన్నారు. అంతేకాక పొదుపు పెట్టుబడి కి సంబంధించిన వాటి ద్వారా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియాన మాట్లాడుతూ మహిళా స్వావలంబన సాధికారతలో ఆర్థిక అక్షరాస్యత ముఖ్యపాత్రను పోషిస్తుంది అని అన్నారు. ఇందులో ప్రోగ్రామ్ సమన్వయకర్త కస్తూరిబాయ్ మాట్లాడుతూ విద్యార్థులకు స్టాక్ మార్కెట్లకు సంబంధించి ఐపీవోలు, ప్రాథమిక మార్కెట్లను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.జయరాజు, స్టాఫ్ సెక్రటరీ వీరయ్య, వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు సరోజన మొదలగు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటాం

- గజ్వేల్ తహసీల్దార్ శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-గజ్వేల్



ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ తహసీల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములకు ఇప్పటికే హద్దులు ఉన్నాయని మరిన్ని ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు పాతుతామని అన్నారు. గజ్వేల్ మండలంలో ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణం చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. చెరువు కుంటలు సంబంధించిన ప్రభుత్వ భూమిని గుర్తిస్తున్నామని తెలిపారు. ఎఫ్‌టీఎల్, ఇతర భూములను గుర్తిస్తున్నట్లు చెప్పారు

ఇంటర్ సీఈసీలో అడ్మిషన్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం


నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలుర)లో ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో సీట్లు ఖాళీగా ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.అశోక్ బాబు బుధవారం తెలిపారు. సీట్లభర్తీ కై అర్హత కలిగిన అభ్యర్థులు టీసీ, బోనఫైడ్, కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు వర్జినల్‌తో పాటు జిరాక్స్ కాపీలు,నాలుగు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు..

పూర్వ విద్యార్థుల సాయం గొప్పది

- గజ్వేల్ నోడల్ అధికారి వెనుగందుల కృష్ణ

నవతెలంగాణ -గజ్వేల్



పాఠశాలలో చదువుకొని అదే పాఠశాలకు పూర్వ విద్యార్థుల గుర్తుంచుకొని సాయం చేస్తున్నారంటే గొప్ప విషయమని గజ్వేల్ మండల నోడల్ అధికారి వెనుగందుల కృష్ణ అన్నారు. మంగళవారం సాయంత్రం గజ్వేల్ మండలం మక్తమాసం పల్లి పాఠశాలలో విద్యార్థులకు వాత పుస్తకాలు పలకలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర వాటిని పూర్వ విద్యార్థి ఎండి గౌస్ ఉద్దీన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిది అన్నారు. ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తేవాలని భారతీయ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలలో పూర్వ విద్యార్థులు తమ సహాయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మక్త మాసంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, మాజీ సర్పంచ్ వెంకటేశం, బంగ్లాంగ్ కపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, కోమటి బండ గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, హైమత్ నగర్ ప్రధానోపాధ్యాయులు కాశీనాథం, రంగంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పద్మ, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తొగుట




ఆత్మీయులు ఎల్లారెడ్డిపేట (లింగాపూర్)కు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు నందారం మంగ కుమారుడు సాయిచరణ్ గౌడ్-రాధ్య వివాహం బుధవారం సిద్దిపేట వీఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహానికి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ సిరి నేని గోవర్ధన్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, గ్రామ పార్టీ అధ్యక్షులు నందారం వెంక ట్ గౌడ్, తగరం అశోక్, నాయకులు నందారం నరేందర్ గౌడ్, సతీష్ గౌడ్, భాస్కర్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మున్సిపల్ డైలీ వేజ్ కార్మికులకు కనీస వేతనం రూ.16,500 ఇవ్వాలి

- వీరికి సిద్దిపేట మున్సిపాలిటీలో గ్రూపులు ఏర్పాటు చేయాలి
- ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్






నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

మున్సిపాలిటీలో పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికులకి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు ఇస్తున్న మాదిరిగానే రూ.16,500లు వేతనాన్ని ఇవ్వాలని, వారికి సొసైటీ గ్రూపులను ఏర్పాటు చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ఏవో రెహమాన్‌కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీలో గత ఆరేళ్లుగా పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికులకి జీవో నెంబర్ 60 ప్రకారం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఇస్తున్న మాదిరిగా 16,500 ఇవ్వకుండా మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో 12వేలు నిర్ణయించి వాటిని కూడా అమలు చేయకుండా కేవలం 8వేల నుంచి 10వేల వరకే జీతాలు ఇస్తున్నారని, శ్రమ చేసుకునేటప్పుడు ఎనిమిది గంటల నుంచి 10 గంటల వరకు పనులు చేపిస్తున్న వారి శ్రమకు తగ్గ ఫలితాలు ఇవ్వడం లేదని కాబట్టి వెంటనే సొసైటీ గ్రూపులు ఏర్పాటు చేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల మాదిరిగానే వీరికి కూడా 16,500 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు దబ్బేట రాజయ్య కార్మికులు నరసవ్వ, బాలమని, శేఖర్, బాలు, తదితరులు పాల్గొన్నారు.


శివార్ వెంకటాపూర్ గ్రామాన్ని కలెక్టర్, సీపీ సందర్శించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో దుర్గమ్మ పండగ సందర్భంగా దళితులను బోనాలు తీయకుండా అడ్డుకున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని, ఈ గ్రామాన్ని కలెక్టర్, సీపీ సందర్శించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన గ్రామాన్ని సందర్శించి, ఘటనకు సంబంధించిన విషయాలను దళితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రితం సంఘటన జరిగిన ఇంతవరకు ఏసీపీ, తహసీల్దార్, ఆర్డీవో గ్రామానికి సందర్శించక పోవడం బాధకరమన్నారు. ఇపటికైనా ఈ గ్రామాన్ని కలెక్టర్ ,పోలీసు కమిషనర్ వెంటనే సందర్శించి గ్రామంలో కుల కులరక్కసినీ రూపుమాపే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి జగదేవపూర్ మండలంలో దళితులపై కులవివక్షత కొనసాగుతుందని గతంలో తిమ్మాపూర్‌లో, చాట్లపల్లిలో, ఇటిక్యాలలో చాలా గ్రామాల్లో కులవివక్షత కొనసాగుతుదన్నారు. అధికారులు, పోలీసు యంత్రం కుల వివక్ష తనను రూపుమాపే చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 30వ తారీకు పౌర హక్కుల దినాన్ని మండల కేంద్రాలలో జరపాలని కోరారు. అలాగే శివారు వెంకటాపూర్ గ్రామాన్ని పౌర హక్కుల దినం సందర్భంగా సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి, అందరూ కలిసిమెలిసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి, డివిజన్ నాయకులు వెంకటేష్, మర్కుక్ మండలాధ్యక్షులు పొట్టొల్ల దాసు, గ్రామస్థులు ఎల్లమ్మ, మల్లమ్మ, కిష్టమ్మ తదితరులున్నారు.



నవతెలంగాణ-చేర్యాల

దళితులు బోనాలు తీయకుండా అడ్డుకున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని కేవీపీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని కేవీపీఎస్ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో దర్శనం రమేష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో దుర్గమ్మ పండగ సందర్భంగా దళితులను బోనాలు తీయకుండా అడ్డుకున్నారని అన్నారు. వెంకటాపూర్ గ్రామాన్ని కలెక్టర్, సీపీ సందర్శించాలని, సంఘటన జరిగి నాలుగు, ఐదు రోజుల కావస్తున్నా ఇంతవరకు ఏసీపీ, తహసీల్దార్, ఆర్డీవో గ్రామాన్ని సందర్శించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా గ్రామాన్ని కలెక్టర్, సీపీ సందర్శించి గ్రామంలో కుల రక్కసిని రూపుమాపే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి జగదేవపూర్ మండలంలో దళితులపై కులవ్యక్షత కొనసాగుతుందని గతంలో తిమ్మాపూర్, చాట్లపల్లి, ఇటిక్యాల తోపాటు చాలా గ్రామాలలో కులవివక్షత కొనసాగుతున్న రెవెన్యూ సిబ్బంది, పోలీసు యంత్రాంగం కుల రక్కసిని రూపుమాపే చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్ననారని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 30న పౌర హక్కుల దినాన్ని మండల కేంద్రాలలో జరపాలని కోరారు. శివారు వెంకటాపూర్ గ్రామాన్ని పౌర హక్కుల దినం సందర్భంగా సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి అందరూ కలిసిమెలిసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు బాలరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు


టీపీటీఎఫ్ గజ్వేల్ మండలం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ- గజ్వేల్



టీపీటీఎఫ్ గజ్వెల్ మండల శాఖ ఎన్నికలను బుధవారం గజ్వేల్ పట్టణం లో గజ్వెల్ జోన్ ఆఫీస్‌లో నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షులుగా తాళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గోక విద్యాసాగర్‌ను ఎన్నుకున్నారు. ఎన్నకల పరిశీలకులుగా జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ వ్యవహరించారు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రం, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, గజ్వెల్ మాజీ అధ్యక్షులు పాపి రెడ్డి, మిగతా గౌరవ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, వేణు, శ్రీనివాస్, మంజుల, జ్యోతి, శ్రీనివాస్, మీనయ్య, పెంటయ్య, మల్లయ్య, ఎల్లయ్య నర్సిములు, కరుణాకర్, వరప్రసాద్, హఫీజ్, మోహన్ రావు, వేణు గోపాల్, రమేష్,సత్తయ్య తదితరులు హాజరు అయ్యారు. నూతన కమిటీ తీర్మానాలు..సమైక్య ఉద్యమాల ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా మన్నారు. పీఎస్‌హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి బీఈడీ,డీఈడీ విద్యార్హత కలిగిన ఎస్టీటీ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలన్నారు.పాత పెన్షన్ పథకం అమలు చేయాలి. పెండింగ్ డీఏలను, బిల్లులను చెల్లించాలన్నారు. త్రీ వన్ సెవెన్ బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రమో షన్ల ద్వారా విద్యాబోధన బలపడుతుందని వారు పేర్కొన్నారు.


నవతెలంగాణ-గజ్వేల్



టీఎస్‌యూటీఎఫ్ గజ్వేల్ మండల నూతన కార్య వర్గ ఎన్నిక స్థానిక కార్యాలయంలో జరిగింది. ఈ ఎన్ని కల అధికారిగా సంఘ రాష్ట్ర నాయకులు వి.సత్యనారా యణ నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయిం చారు. టీఎస్‌యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణమాట్లా డుతూ విద్యారంగ సమస్యలు ఉపాధ్యాయుల సంక్షేమానికి టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఉద్యోగస్తులకు శాపంగా మారిన సీపీఎస్‌ను రదు ్దచేయ్యాల్సిందేనని మరే ఇతర ప్రత్యామ్నాయ విధానాన్ని అంగీకరించేది లేదని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు. అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్ రద్దు చేయాలని ఉద్యోగస్తులకు రావలసిన డీఏలను మంజూరు చేసి పెండింగ్‌లో ఉన్న బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ప్రశాంత్ మాట్లాడుతూ గజ్వేల్ మండలం ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

రుణమాఫీ కుటుంబ నిర్ధారణ సర్వేను ప్రారంభించిన వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-తొగుట



రుణమాఫీ కుటుంబ నిర్ధారణ సర్వేను ప్రారంభించినామని, వారం రోజుల్లో సర్వే పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని మండల వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు. బుధవారం మండలంలోని కాన్గల్ గ్రామంలో రెండు లక్షల రుణ మాఫీ కానీ కుటుంబ నిర్ధారణ సర్వే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏపీజీవీబీ, ఎస్బీఐ బ్యాంకుల పరిధిలో 205 మంది ఉన్నారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ రైతుల కుటుంబాలను నిర్ధారణ చేయవలసి ఉంది ఇందుకు సంబంధించి సర్వే ప్రారంభిం చామన్నారు. వారం రోజులలో ఈ సర్వే పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని చెప్పారు. ఈ రైతులకు రుణ మాఫీ వర్తించేలా కృషి చేస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు.

కవిత అరెస్టు, బెయిల్‌కు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదు

- ఎంపీ రఘునందన్ రావు




నవతెలంగాణ-సిద్దిపేట

కవిత అరెస్టుకు బిజెపికి, కవిత బెయిల్‌కు బిజెపికి ఎలాంటి సంబంధం లేదని, సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిందని, కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి, మహేష్ కుమార్‌లు తెలుసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. బుధవారం కలెక్టర్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సమస్యలను పక్కదారి పట్టిస్తుందని అన్నారు. సుప్రీం కోర్ట్ బెయిల్ ఇస్తే రాజకీయం చేస్తున్నారని, ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి సోరెన్‌కు బెయిల్ వచ్చిందని అప్పుడు మాట్లాడని కాంగ్రెస్ నాయకులు, కవితకు బెయిల్ వస్తే బీజేపీతో సంబంధం అని మాట్లాడడం ఎంతవరకు న్యాయమన్నారు. బెయిల్ సుప్రీంకోర్టు ఇస్తుందా, బీజేపీ ఇస్తుందా అని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ ముస్లిం మహిళలకు మనోవర్తి ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెబితే, ఆర్డినెన్స్ ద్వారా దానిని పక్కన పెట్టాడని, రాహుల్ గాంధీ కవితకిచ్చిన బెయిల్ సుప్రీంకోర్టు ఇస్తే ఆయన కూడా బీజేపీ పై మాట్లాడటం సబబా అని అన్నారు. ప్రజాస్వామ్యం పై, పార్లమెంటుపై, సెబీపై, కోర్టులపై కాంగ్రెస్ కు నమ్మకం లేదన్నారు. బీజేపీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు అన్నింటిని పరిశీలిస్తున్నారని అన్నారు. పార్టీలోకి ఎవరిని విలీనం చేసుకోవాలని బీజేపీ ఆలోచించడం లేదని, తమ పార్టీతో నాకు తెలిసినంతవరకు ఎలాంటి సంప్రదింపులు ఏ రాజకీయ పార్టీ చేసినట్టు దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కోర్టును గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై జిల్లా స్థాయి అవగాహన సదస్సు


నవ తెలంగాణ -గజ్వేల్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ స్పోర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలోని ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, డిగ్రీ కళాశాలలోని ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, ప్రోగ్రాం ఆఫీసర్స్ అందరూ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సుకి గజ్వేల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిక్కత్ అంజుమ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తరపున భవాని, గజ్వేల్ ఐసీడీసీ అధికారి మల్లారెడ్డి లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఎయిడ్స్ కి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా యువతనే ఎయిడ్స్ బారిన ఎక్కువగా పడటం దురదృష్టకరమన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా స్నేహపూర్వకంగా మెదలాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులను కూడా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ బి. కస్తూరి డా.జయరాజు, డా. ఎస్. మహేందర్, డా. వై రామచంద్రం, డా. పెద్దిరాజు, డా.శ్రద్ధానందం, డా.పుణ్యమ్మ, వెంకటేశ్వర్లు ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు, ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


యువత గంజాయి మత్తుపదార్థాలకు బానిస కావద్దు

- విద్యార్థి దశ చాలా కీలకం
- సమయాన్ని వృధా చేయవద్దు చాలా విలువైంది సమయం
- గజ్వేల్ సీఐ బి.సైదా









నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ, విద్యార్థులు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని, యువత గంజాయి మత్తుపదార్థాలకు బానిస కావద్దని గజ్వేల్ సీఐ బి.సైదా అన్నారు. బుధవారం జీఎంఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులకు చట్టాలు,గంజాయి మత్తు పదార్థాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సైదా మాట్లాడుతూ మనిషి మనుగడకు చదువు, సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను, గురువులను గౌరవించడం చాలా ముఖ్యమన్నారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి విద్యార్థులకు తెలిపారు. షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల పై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. సామాజిక రుగ్మతల గురించి, చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదని సమయం విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దని, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియజేశారు. గంజాయి డ్రగ్స్, మత్తు పదార్థాలు సేవించమని,సేవించే వారి సమాచారం పోలీసులకు తెలుపాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన, అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. పిర్యాదు ఒక చీటీని రాసి అందులో వేయాలని విద్యార్థినిలకు సూచించారు. గజ్వేల్ షీ టీమ్ బృందం వారు వచ్చి ఆ వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు -ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తొగుట సీఐ ఎస్కే లతీఫ్, ఎస్ఐ రవికాంత్ రావు సూచించారు. బుధవారం మండలంలోని రాంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం అల్లకల్లోలం అవుతుందని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఎవరైనా గంజాయి అమ్మినట్లు, సేవిస్తున్నట్లు మీకు తెలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఇతర వివరాలు గుర్తు తెలియని వ్యక్తులకు తెలుపొద్దని హెచ్చరించారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావివ్వకుండా, ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని కోరారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకొని ఇష్ట పడి చదువుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరస్తులు పంపే ఏ లింకులు ఓపెన్ చేయొద్దని హితవు పలికారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అయ్యబాబోయ్ కుక్కలు

- సాంఘిక సంక్షేమ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులను గీరిన కుక్కలు
- కుక్క దాడిలో గోర్లతో ఘాట్లు పడ్డ విద్యార్థులు




నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం ఇన్సాన్ పల్లి పరిధిలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతికి చెందిన ముగ్గురు విద్యార్థులను కుక్క తన గోర్లతో గీరిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు, సిబ్బంది , స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు శనివారం రాత్రి సమయంలో హాస్టల్ గది నుంచి బయటికి రాగా అక్కడ ఉన్న కుక్క వీరిని చూసి ఒక్కసారిగా బెదరడంతో విద్యార్థులు భయంతో పరుగులు తీయగా ఆ గందరగోళంలో ముగ్గురు విద్యార్థులకు కుక్క గోర్ల ఘాట్లు పడ్డట్టు తెలిసింది. ఈ విషయమై విద్యార్థులకు సమీప హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ ఇప్పించినట్లు సిబ్బంది తెలిపారు. ప్రస్తుతానికి కుక్కల దాడుల ఘటనలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కొనసాగుతున్నప్పటికీ పాఠశాల ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు ఇంత నిర్లక్ష్యంగా ఉండడం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. తల్లిదండ్రులు వచ్చిన ప్రతిసారి కుక్కలు, కోతులు హాస్టల్లో కనిపిస్తున్నాయని ఎన్నిసార్లు చెప్పినా స్థానిక ఉపాధ్యాయ సిబ్బంది నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా కుక్కలు, కోతులు వస్తున్న మాట వాస్తవమేనని వాటి నియంత్రణకు పై అధికారులకు విన్నవించామని తెలిపారు.

రైతుల కుటుంబ వివరాల సేకరణ

- రైతు రుణ మాఫీ గ్రామాల్లో రైతు కుటుంబ నిర్ధారణ
- ఏడీఏ బాబు నాయక్




నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

నియోజకవర్గ పరిధిలోని రైతు కుటుంబాల ఫ్యామిలీ గ్రూపింగ్ ఫోటోలు ఆన్లైన్ నమోదు చేస్తున్నామని గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని గజ్వేల్, కొండపాక, కూకూనుర్ పల్లి, రాయిపోల్ ఫ్యామిలీ గ్రూపింగ్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు కుటుంబాల వివరాల సేకరణ పూర్తయ్యే వరకు కొనసాగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని గజ్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గజ్వేల్, కొండపాక, కూకూనుర్ పల్లి, రాయిపోల్ మండలాల ప్రారంభించ మన్నారు. ఈ మండల పరిధిలోని సర్వీస్ బ్యాంకుల పరిదిలోని గ్రామాల్లో వ్యవసాయ అధికారులు, స్వయంగ సందర్శించి రైతు కుటుంబాల (ఫ్యామిలీ గ్రూఫింగ్)పోటోలు తీసుకుని ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. దీని ఆధారంగ అర్హతలను బట్టి ప్రభుత్వం నుంచి రుణ మాఫీ డబ్బులు సంబంధిత రైతు అకౌంటులో జమ కావడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కోడకండ్ల గ్రామంలో రుణ మాఫీ, కుటుంబ నిర్ధారణ కార్యక్రమం రైతు కుటుంబాల ఫోటోలు ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందన్నారు. దీనిని రైతులు గ్రహించి సంబంధించిన వివరాలు సరైన విదంగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎఓ నాగరాజు, ఎఈఓ నర్సింలు, రైతులు, తదితరులు పాల్గోన్నారు.

రైతు రుణమాఫీ కుటుంబ నిర్ధారణకు సర్వే

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని గంగాపూర్, ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామాలలో రుణమాఫీ 2024 అర్హులై ఉండి రేషన్ కార్డు లేని రైతుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డా. టి. నాగేందర్ రెడ్డి , నిర్వహించారు. ఇందులో భాగంగా కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను రైతు భరోసా యాప్ లో పొందుపరచడం జరుగుతుందని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఈ రేషన్ కార్డు లేని రైతుల ఇంటి దగ్గరికి వ్యవసాయాదికారులు వస్తారని ఆ వివరాలు సేకరిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్ విష్ణువర్ధన్, భాను శ్రీ, రైతులు, తదితరులున్నారు.

నవతెలంగాణ
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 29 ఆగస్టు 2024 | www.navatelangana.com

సీజన్ వ్యాధుల నివారణకు చర్యలు

- మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య



నవతెలంగాణ-గజ్వేల్

సీజన్ వ్యాధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. బుధవారం మున్సిపాలిటీలో పలు వార్డుల్లో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుంట దోమల లార్వా నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది చెత్త సేకరణ ఎలా చేస్తున్నారని పరిశీలించినట్లు ఆయన అన్నారు. ఇంటింటా చెత్త సేకరణ స్వచ్ఛ ఆటో ద్వారా మున్సిపల్ సిబ్బంది క్రమం తప్పకుండా చేస్తున్నారని ఆయన చెప్పారు. చెత్త సేకరణ చేస్తున్న సిబ్బందికి అంతరాయం లేకుండా సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులో ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇంటి చుట్టూ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా చూడాలన్నారు. మురికి కాలువలో మురికి నీరు నిండిపోయిన చోట సిబ్బంది మరిచిన సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. స్వచ్ఛ ఆటో ప్రతి ఇంటి నుంచి ప్రతి వార్డు నుంచి చెత్త సేకరణ చేస్తున్నట్టు చెప్పారు. మురుగు కాలువలో పీచుకరి, నీటి నిల్వ ఉండకుండా మురుగు కాలువలను శుభ్రం వెంటనే చేయిస్తున్నామని ఆయన అన్నారు.

రుణమాఫీలో రేషన్ కార్డు లేని రైతుల నిర్ధారణ

నవతెలంగాణ- రాయపోల్




రేషన్ కార్డు లేనివిధంగా రుణమాఫీ జరగని రైతులను నిర్ధారించడం కోసం సర్వే నిర్వహించడం జరుగుతుందని రాయపోల్ వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల నిర్ధారణ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. దానిలో భాగంగానే వివిధ కారణాలతో రుణమాఫీ జరగని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని రేషన్ కార్డు లేకుండా రైతు రుణమాఫీ కానీ 109 మంది రైతులు రాయపోల్ మండల వ్యాప్తంగా ఉన్నారని వారందరి ఆధారాలు, ధృవపత్రాలు తీసుకొని పై అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, మాజీ వైసీపీ రాజిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన్ చంద్ జీవితం ఆదర్శనీయం

- అంతర్జాతీయ యోగా క్రీడాకారుడు సిద్ధారెడ్డి

నవతెలంగాణ-అక్కన్నపేట




సుప్రసిద్ధ భారతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జీవితం నేటి తరం క్రీడాకారులకు ఆదర్శణీయమని అంతర్జాతీయ యోగా క్రీడాకారుడు, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ (రిటైర్డ్) నాగిరెడ్డి సిద్దారెడ్డి అన్నారు. బుధవారం అక్కన్నపేట మండలం గౌరవెల్లి ఉన్నత పాఠశాలలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, సిద్దిపేట జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు క్రీడా దినోత్సవ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మేజర్ ధ్యాన్చంద్ సామాన్యమైన నిరుపేద కుటుంబంలో జన్మించి తను ఎంచుకున్న క్రీడారంగంలో అంచలంచెలుగా ఎదిగారన్నారు. దేశానికి పతకాలు సాధించి పెట్టి ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన క్రీడారంగంలో దేశానికి చేసిన సేవలకు గానూ అత్యున్నత పురస్కారంతో పాటు ఆయన పేరు మీద ధ్యాన్చంద్ ఖేల్ రత్న అవార్డు క్రీడా పురస్కారాన్ని ఇచ్చి భారత ప్రభుత్వం క్రీడాకారులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనంతుల జ్యోతి, ఉపాధ్యాయులు రామన్ బాబు, నోముల చంద్రారెడ్డి, అడేపు శ్రీనివాస్, శంకర్ నాయక్, కృష్ణకుమారి, రైసా నస్రీన్, రమాదేవి , ఏవిఆర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ ప్రొఫెసర్ రియాజ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్




తెలంగాణ సమాజాన్ని జ్ఞాన సమాజంగా మార్చలనే కృత నిచ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్ర గ్రంధాలయ చైర్మెన్ ప్రొఫెసర్ రియాజ్ అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెట్రోపాలిటన్ సిటీలలో ఉన్న విధంగా హుస్నాబాద్‌లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాలను అభివృద్ధి చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను నిరుద్యోగులకు అందుబాటులో ఉంచే విధంగా కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు పొన్నం ప్రభాకర్ ను అక్కున చేర్చుకోని ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిగా స్థానం రావడానికి హుస్నాబాద్ ప్రజలు కారణమయ్యారన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో హుస్నాబాద్ లో సిద్దిపేట జిల్లాకు తలమానికంగా ఉండేవిధంగా గ్రంధాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి , అక్కు శ్రీనివాస్, కోమటీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్ని అప్రమత్తం చేయాలి

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహరాజ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్




రాష్ట్రవ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు వైద్య శాఖ సిబ్బంది ప్రజల్ని అప్రమత్త పరచి తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ ప్రయిమరీ హెల్త్ సెంటర్ ను మండల కమిటీ ముఖ్య నాయకులతో కలిసి సందర్శించారు. పీహెచ్‌సీలో పనిచేస్తున్న సిబ్బందిని చికిత్స కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న నూతన ప్రైమరీ హెల్త్ సెంటర్ ను భవనాన్ని త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు వైద్య సదుపాయాన్ని అందించాలని అన్నారు. అనంతరం పోతారం ఎస్ లోని మండల ప్రాథమిక పాఠశాలలోని మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న టాయిలెట్ బిల్లుల్ని, మధ్యాహ్న భోజన బిల్లుని వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు చంచల ఎల్లన్న, మండల నాయకులు, మీడియా ఇంచార్జ్ మొలుగురి శేఖర్, శ్రీనివాస్, బోయిని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు పోలీస్ పర్మిషన్ తప్పనిసరి

- ఆన్లైన్లో అప్లయ్ చేసుకోవాలి
- డీజేలకు అనుమతి లేదు
- మర్కుక్ ఎస్ఐ ఓ.దామోదర్

నవతెలంగాణ-మర్కుక్



మండలాల్లో అన్ని గ్రామాల్లో వినాయకుడి మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని మర్కుక్ ఎస్ఐ ఓ. దామోదర్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు వెబ్ సైట్లో అప్లై చేసుకోవాలని సూచించారు. బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం.నుంచి ఉదయం 6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు. పూర్తి వివరాల కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ ఓ, ఎస్ఐ వద్ద నుంచి సమాచారం తెలుసుకోవలన్నారు. అంతేకాకుండా పోలీస్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. కరెంట్ కనెక్షన్ కోసం డీడీలు తీయాలని, విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరన్నారు. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దని, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలన్నారు. డీజేలకు అనుమతి లేదని, రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలని, ఫైర్ సేఫ్టీ తప్పక పాటించాలన్నారు. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ముఖ్యంగా శాంతియుత వాతావరణంలో పండుగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులున్నారు.

నేడు శివారు వెంకటాపూర్‌కి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్


నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామ దళితులకు మనోధైర్యాన్ని కల్పించడానికి గురువారం గ్రామాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య జిల్లా అధికారులు బృందం సందర్శించనున్నారు.

నేడు శివారు వెంకటాపూర్ లో పౌరహక్కుల దినోత్సవం

మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామా గ్రామంలో మర్కుక్ పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మర్కుక్ తహసీల్దార్ ఆరిఫా తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నాలని సూచించారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఇవ్వండి




నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవితో పాటు ఇతర కమిటీ చైర్మెన్ పదవులను పార్టీకి కష్టపడే వారికి ఇవ్వాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు బుధవారం గజ్వేల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దూరు మల్లారెడ్డి వినతిపత్రం అందించారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సీనియర్లను పట్టించుకోవడంలేదని వారు మంత్రి దృష్టికి తీసుకుపోయారు. గజ్వేల్ నియోజకవర్గంలో మూడు మార్కెట్ కమిటీలు, రెండు దేవాలయాల కమిటీలు ఉన్నాయని వీటిని పార్టీకి కష్టపడ్డ వారికి సముచిత స్థానం కల్పించేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకపోతానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా తదితరులు ఉన్నారు.

ఐకేపీ వీఓఏలకు కనీస వేతనము రూ.26 వేలు అమలు చేయాలి

- గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వేతనాలు ఇవ్వాలి.
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల్ స్వామి డిమాండ్





నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఐకెపి వీవోఏలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం రూ.26 వేల అమలు చేయాలని గ్రేడ్లతో నిమిత్తం లేకుండా వేతనాలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కామన్ గోపాలస్వామి డిమాండ్ చేశారు.బుధవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ముందు ఐకేపీ వీఓఏలు ధర్నా నిర్వహించారు. అనంతరం కావున గోపాలస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఎస్ఐఆర్పి)లో గ్రామ స్థాయిలో 17,606 మంది విఓఏలు (గ్రామ సంఘాల సహాయకులు) పని చేస్తున్నారు. రాష్ట్రంలో 4,31,571 గ్రూపోల్లో 46,25,704 మంది మహిళాల అభివృద్ధికి మహిళా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేస్తూ మహిళాల ఆర్థికంగా, సామాజికంగా అవగాహన కల్పిస్తున్నారు. 20 ఏళ్ల నుంచి గ్రామాల్లో మహిళల అభ్యున్నతికి మహిళ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికం గా, సామాజికంగా ఎదగడా నికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి లోన్స్ ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నారు. మహిళా సంఘాల పనులే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్నిరకాల సంక్షేమ పథకాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వచ్చి 10 ఏళ్ళు దాటినా విఓఏల బ్రతుకులు ఏమీ మారలేదు. విఓఏలకు సెర్ప్ నుంచి కేవలం రూ.5వేల గౌరవ వేతనం మాత్రమే చెల్లిస్తున్నారు.గ్రామ సంఘం పుస్తక నిర్వహణ కొరకు ఎంపిక చేసిన విఓఏలకు నేడు అనేకరకాల పనులు చేయిస్తున్నారు. ఎంతో మంది విఓఏలు ప్రభుత్వం ఇస్తున్న అతి తక్కువ గౌరవ వేతనంతో కుటుంబాలు గడవక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విఓఏలు అనారోగ్యంతో, ప్రమాదాల వలన మరణిస్తున్నారు. కనీస బీమా సౌకర్యం లేక వీఓఏల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించి ప్రతి వీఓఏకు రూ.10 లక్షల సాధారణ బీమా సౌకర్యం, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయి. విఓఏలకు ఇచ్చే కొద్దిపాటి వేతనం ఎటూ సరిపోవడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం, విఓఏలకు కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలి. విఓఏలకు ప్రతినెలా రెగ్యులర్గా వేతనాలు వ్యక్తిగత ఖాతాల ద్వారా ఇవ్వాలని, వీఓఏల వేతనాలు గ్రేడింగ్తో సంబంధం లేకుండా చెల్లించాలని, స్త్రీనిధి ఇన్సెంటివ్ పెంచి విఓఏలకు ఇవ్వాలని, అర్హులైన విఓఏలను సీసీలుగా ప్రమోషన్స్ ఇవ్వాలి. సెర్ప్ నుంచి రూ.5వేలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నుంచి రూ.3 వేల తీసుకోవాలని నిర్ణయించారు. మరి గ్రామ సంఘాలకు ఆదాయం లేక అమలు కావడం లేదు వివో ఏలు ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటు న్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల భవిష్యత్తులో మరింత పోరాటం పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించినారు. జిల్లా సీఐటీయూ సహాయక కార్యదర్శి చొప్పరి రవికుమార్, తలపాక కిష్టయ్య, మహేష్, ఎల్ల స్వామి, భవాని, రుక్మిణి, నిఖిత,తదితరులు పాల్గొన్నారు

బాబోయ్ నంగునూరులో కుక్కలు

- భయాందోళనలో బాటసారులు


నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో అడుగడుగునా కుక్కలు సంచరించడంతో బాబోయ్ నంగునూరులో కుక్కలు ఉన్నాయంటూ బేంబేలెత్తుతున్నారు. వీధికుక్కల బెడదను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. చికెన్, మటన్ విక్రయదారులు వాటి వ్యర్థాలను ఇష్టమొచ్చినట్లు పడేస్తుండటం వల్ల మాంసం కోసం రోడ్ల వెంబడి నడిచే బాటసారులను సైతం వదలటం లేదని వాహనదారులు వాపోతున్నారు. కోళ్ళ నుంచి తీసిన వ్యర్థాలను రోడ్డు ప్రక్కలా ఇష్టారాజ్యంగా పడేస్తున్నారు. దీంతో ఆ రోడ్డు మీద పోయే బాటసారులు, వాహనదారులను సైతం కురుస్తున్నాయి. పదుల సంఖ్యలో జమై వచ్చి పోయే బాటసారులపై స్వైరవిహారం చేస్తున్నాయి. పరిసరాల పరిశుభ్రత పై దృష్టి పెట్టాలని రోజు చెబుతున్న గ్రామ పంచాయతీ అధికారులు ఈ మాంసం వ్యర్థాలను ఇష్టమొచ్చినట్లు పడేయరాదని చెప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. వాహనంపై వెళ్ళే వారిని సైతం వదలటం లేదని గ్రామస్థులు తెలియజేశారు. రోడ్డుపై పడటం వల్ల తీవ్రంగా గాయపడ్డ సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. కుక్క కరిచిన సమయానికి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం సిద్దిపేట కు వెళ్ళిన సంఘటనలు అనేకం ఉన్నాయి. కిరాణ, వర్తకం, హెూటళ్ళ నిర్వాహకులు సైతం అవసరం లేని వస్తువులు రోడ్ల మీద పడేయడం వల్లే వాటిని తినడానికి వచ్చి పోయే వారిని వదలడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధిస్తామని చెప్పడం మట్టుకేనని ముచ్చటించుకుంటున్నారు. వర్షం వేస్తే రోడ్లపై పడేసిన వ్యర్థాలు మురికి కాలువలో పోతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు కుక్కల బెడద ను నివారించాలని నంగునూరు ప్రజలు కోరుతున్నారు.



మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ



నవతెలంగాణ-సిద్దిపేట

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఒక కళాశాలలో మహిళలపై జరుగుతున్న దాడులు అనే అంశంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలపై, విద్యార్థినులపై ప్రేమ పేరుతో అత్యాచార దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అశ్లీలత పెరిగిందని వీటిని నియంత్రించే పాలకవర్గాలు పనిచేయడం లేదని అన్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డుల ప్రకారం దేశంలో ప్రతి ఒక్క గంటకు ఒక మహిళపై దాడులు జరుగుతూనే ఉన్నాయనీ, తెలంగాణ రాష్ట్రంలో కూడా విచ్చల విడిగా జరుగుతున్నాయని, ఇలాంటి సంస్కృతి పోవాలని, మహిళలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పశ్చిమ బెంగాల్ మెడికల్ విద్యార్థినీ పై, తెలంగాణ రాష్ట్రంలో దిశా సంఘటన జరిగిన సందర్భంలోనూ పసిపిల్లలపై లైంగిక దాడులు జరిగినప్పుడు, ప్రేమ పెళ్లిల పేరుతో పరువు హత్య జరిగినప్పుడు ఎస్ఎఫ్ఐ వారికి అండగా నిలబడి పోరాడిందనీ అన్నారు. కళాశాల వసతి గృహాల్లో సీట్లను పెంచాలని, విద్యార్థిని హాస్టల్లో తగిన భద్రత కోసం సీసీ కెమరాలు ఏర్పాటు చేయాలని కోరారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న బాలికల సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలనీ, మౌలిక సదుపాయాలు కల్పించాలనీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, నాయకులు చెప్యాల సంతోష్, బత్తుల అభిషేక్, కావ్య, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ,ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

- టీఎస్‌యుటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌యుటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దుబ్బాక మండల శాఖ ఆధ్వర్యంలో దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట, దుంపలపల్లి హై స్కూల్, మండల పరిధిలోని తిమ్మాపూర్, పెద్దగుండవెల్లి, పద్మనాభునిపల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం సందర్శించారు. అనంతరం యుటీఎఫ్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సంధ్బంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి యాదగిరి మాట్లాడుతూ కేంద్ర కేబినెట్ ఈనెల 24న యునైటెడ్ పెన్షన్స్ స్కీంను ఉద్యోగులందరికీ అమలు చేస్తామని తెలుపుతూ ఆమోదం తెలిపిందని, ఈ విధానం ఉద్యోగులకు సరైనది కాదన్నారు. అలాగే పెన్షన్ విధానంలో పేర్లు మార్చడం సరైనది కాదని ఉద్యోగులందరికీ మేలు చేసే పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం. కృష్ణ, దుబ్బాక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొంబాయి శీను, ఏ.రాములు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి, ఇస్మాయిల్, ఎన్. యాదయ్య, సక్రియ, రాజేశం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


జాతీయ ఎస్సీ కమిషన్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌ను కలిసిన డీబీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో దుర్గామాత అలయంలో దళితులు బోనాలు సమర్పించకుండా అడ్డుకొని కుల వివక్ష అంటరానితనం పాటించిన బిసి ల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ కమిషన్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ జిల్లా అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివారు వెంకటాపూర్ గ్రామంలో బొంద్రాయి, మైసమ్మ, ఎల్లమ్మ, దుర్గమ్మ గ్రామ దేవతలకు బోనాల ఉత్సవం జరిగిందని, దున్నపోతు వధ తర్వాత ఇక దళితులతో పని లేదని ముదిరాజ్ లు, గౌడ సంఘ నాయకులు దుర్గమాత కు బోనాల సమర్పణకు దళితులు రావద్దని అడ్డుకున్నారు. అంటరానితనం, కుల వివక్ష పాటించి దళితులు బోనాలు సమర్పించకుండా అడ్డుకున్నారు. నిస్సహయ పరిస్థితి లో దళిత వాడ పక్కనె వున్న కొండ పోశమ్మ కాలువలో బోనాలు వెసి గంగలో కలిపామని అసంతృప్తి చెందారు. తమకు జరిగిన అన్యాయం పై పోలీస్ స్టేషను లో పిర్యాదు చేసిన ఎస్.ఐ దామొదర్ కేసు నమోదు చేయకుండా కౌన్సిలింగ్ పేరుతో కాలయాపన చేశారన్నారు. గజ్వేల్ సీ.ఐ మహేందర్ రెడ్డి దృష్టి కి వెళ్ళగా గ్రామాన్ని సందర్శించి ఇరువర్గాలతో చర్చలు జరిపి 5గురి పై బీఎన్ఎస్ ఎస్సీ,ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఈ సమాచారం అందుకున్న ఓ పత్రిక విలేకరి కుల వివక్ష పై ప్రత్యేక కథనం రాయగా కుల వివక్ష బట్ట బయలైనదన్నారు. గ్రామాన్ని సందర్శించి కుల వివక్ష వివరాలను సేకరించి గ్రామంలో, పోలీస్ స్టేషను ముందు నిరసన వ్యక్తం చేసి కుల వివక్ష పాటించిన నిందితుల పై చర్యలు తీసుకొవాలని కొరడం జరిగిందన్నారు. నిందితులను తక్షణమే అరెస్టు చెసి కఠిన చర్యలు తీసుకొని కుల వివక్షను రూపు మాపాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాన్ని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సందర్శించాలని,గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. సకాలంలో ఏఫ్ఆర్ఐ నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించిన ఎస్.ఐ పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం సెక్షన్ 4 ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, పులి కల్పన, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిదాసరి ఎగొండ స్వామి, వేణు డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి శివార్ వెంకటాపూర్ గ్రామ దళితులు, తదితరులున్నారు.

లెక్చరర్ జెజె నవతకు డాక్టరేట్


నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని రాంనగర్‌కి చెందిన జెజె నవతకు ' ఏ స్టడీ ఆన్ పెర్ఫార్మన్స్ ఆఫ్ సెలెక్ట్ పెమెంట్స్ బ్యాంక్స్ ఇన్ ఇండియా' అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ నుంచి డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్సిటీ బుధవారం అధికారికంగా పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశంలో నిర్దిష్ట పెమెంట్స్ బ్యాంకుల పనితీరు ఒక పరిశీలన అనే అంశంపై పరిశోధన సిద్ధాంత గ్రంథాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమర్పించానని, ఆధునిక సాంకేతిక యుగంలో మారుమూల గ్రామాలకు, పట్టణాలకు, తక్కువ ఆదాయ వర్గాలకు బ్యాంకింగ్ సౌకర్యాలను, సేవలను అందించడంలో, పెమెంట్స్, మెరుగైన సేవలను అందించడంతో పాటు ఆర్థిక అక్షరాస్యతను పెంచి, భారత ఆర్థిక వ్యవస్థను డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకో వడంలో బ్యాంకులది కీలక భూమిక అని తన పరిశోధనలో రుజువైందని, ఇకపై ప్రజలకు ప్రయోజన కరంగా ఉండే సామాజిక, ఆర్థిక అంశాలపై తన యొక్క పరిశోధనలను కొనసాగిస్తానని, తన పరిశోధనకు మార్గదర్శకులైన విశ్రాంత సీనియర్ ప్రొఫెసర్ ప్రశాంత ఆత్మకు, తల్లిదండ్రు లు,కుటు ంబ సభ్యులకు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి, అనునిత్యం తనకు తోడ్పాటును అందిస్తూ ప్రోత్సహించిన స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ,సిబ్బంది, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు.

అసంపూర్తిగా ఉన్న భవనంలో తరగతులా...?

- శ్రీ చైతన్య పాఠశాల ఎదుట పీడీఎస్‌యూ నాయకులు ధర్నా
- వార్త సేకరణ కోసం వెళ్లిన మీడియా పై ఏజీఎం మధు దురుసు ప్రవర్తన



నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్

ప్రభుత్వ అనుమతి లేకుండా, అసంపూర్తిగా నిర్మాణమైన భవనంలో శ్రీచైతన్య పేరుతో పాఠశాల, హాస్టల్ ఎలా నిర్వహిస్తారని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ మండిపడ్డారు. బుధవారం పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట బైపాస్ రోడ్‌లో ఇంకా నిర్మాణ దశలోనే ఉన్న ప్రయివేట్ బిల్డింగ్‌లో నిర్వహిస్తున్న శ్రీచైతన్య పాఠశాలలో ధర్నా నిర్వహించారు. ధర్నా చేస్తున్న సందర్భంగా వార్త సేకరణ కోసం వెళ్లిన విలేకరుల పై పాఠశాల ఏజీఎం మధు దురుసుగా ప్రవర్తించారు. అనంతరం పీ.డీ.ఎస్.యు నాయకులు యాజమాన్యాన్ని పాఠశాల గుర్తింపు పత్రాలు చూపించాలని నిలదీశారు. సిద్దిపేట ఏంఈఓ యాదవరెడ్డికి ఫోన్ చేసి పూర్తిస్థాయి అనుమతులు లేక ముందు శ్రీచైతన్య పాఠశాల పేరిట ఇంత జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే ఈ బిల్డింగ్ లో నుంచి పాఠశాల హాస్టల్‌ను తరలించాలని హెచ్చరించారు. అనుమతి లేనిదే పాఠశాల నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమని ధ్వజమెత్తారు. ఫీజుల కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఉపేక్షించమన్నారు. అదే విధంగా రంగధాంపల్లి గ్రామ శివారులో చెరువు శిఖం భూమిలో (బఫర్ జోన్‌లో) నిర్మాణం చేసిన పాఠశాలను హైడ్రాలో భాగంగా కూల్చివేసేలా అధికారులను తక్షణమే జిల్లా కలెక్టర్ ఆదేశించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీచైతన్య విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ పై ఈడీ, సీబీఐ దర్యాప్తు సంస్థలతో విచారణ చేపట్టాలని అదే విధంగా శ్రీచైతన్య విద్యా సంస్థలలో విద్యార్థుల మరణాల పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నేతలు యాదగిరి, సంపత్, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు అనిల్, విక్కి రాజు, పాల్గొన్నారు

సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చెయ్యాలి

- జిల్లా అధ్యక్షులు జాలిగమ బాలకృష్ణ
- జిల్లా కార్యదర్శి నవీన్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేస్తూ, వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం (జేఏసీ) సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. కలెక్టరేట్ ఎలిప్యాడ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు జాలిగామ. బాలకిషన్, నవీన్ కుమార్ మాట్లాడుతూ...గత ఏడాది సెప్టెంబర్ 13న హనుమకొండలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా శాఖలో భాగమైన సమగ్ర శిక్షలో 19, 652 మంది మంది కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్నారు. 2006 నుంచి వివిధ హెూదాల్లో కాంట్రాక్టు పద్ధతిన రోస్టర్ మెరిట్ రోల్ ఆఫ్ రిజర్వేషన్ జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్‌గా ఉన్న కమిటీని ఇంటర్వ్యూలలో కనపర్చిన ప్రతిపాదనంగా కాంట్రాక్టు పద్ధతిన వీరిని ఎంపిక చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ లో సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె దీక్ష శిబిరాన్ని సందర్శించారు. మీ సమస్యలన్నీ మా దృష్టిలో ఉన్నాయని,100 రోజుల్లో మన ప్రభుత్వం వస్తుందని, మీ సంఘ సభ్యులను సచివాలయానికి పిలిచి చాయ్ తాగే లోపు మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల సమస్యలను పరిష్కరించలేదు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గోన్నారు.

వివిధ రాష్ట్రాలలో క్రమబద్ధీకరణ..

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా, హర్యానా, ఢిల్లీ, మధ్యప్రదేశ్ లలో సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ (కనీస వేతనం), సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేస్తున్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్స్..

సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి, అప్పటివరకు కనీస వేతనాన్ని అమలు చేయాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి, 61 ఏళ్ల నిండిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.20 లక్షలు చెల్లించాలి. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య భీమా ఐదు. లక్షలు కల్పించాలి

ఉమ్మడి సర్వీస్ రూల్స్ వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఉమ్మడి సర్వీస్ రూల్స్ వెంటనే అమలు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు జి.తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట అర్బన్ మండల శాఖ సర్వసభ్య సమావేశం రాత్రి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ఇందిరానగర్ లో మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విద్యారంగం తీవ్రంగా నష్ట పోయిందని, వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి సర్వీస్ రూల్స్ ను అమలు చేయాలన్నారు. ఎంఈఓ, డైట్ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేసి విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన 5 డిఏలను వెంటనే ప్రకటించాలని, 2018 జూలై 1 నుంచి పీఆర్‌సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న బకాయిల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం, పాఠశాల మౌలిక వసతుల కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ వజ్రమ్మ , జి.కేశవరెడ్డి, జే. విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట అర్బన్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి. శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కె .కృష్ణ, ఉపాధ్యక్షులుగా అజయ్, శ్రీలత, నవీన్, వినోద్, కార్యదర్శులుగా సలీం, లావణ్య, శకుంతల, ప్రశాంత్, దుబ్బయ్య, జిల్లా కౌన్సిలర్‌లుగా జి తిరుపతిరెడ్డి, పి.భూపాల్ రెడ్డి, ఏ అశోక్ రెడ్డి, టీ శ్రీనివాస్, సరళ కుమారి, మంజుల రాజేందర్, మల్లేషములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలోని ఆకారం గ్రామానికి చెందిన బూదయ్య అనే రైతు కరీంనగర్ పాల ఉత్పత్తి దారుల సంస్థలో ఖాతాదారుడు. బుధవారం ఆయన కుమార్తె ప్రత్యూష వివాహం కాగా కరీంనగర్ డైరీ మేనేజర్ పడకంటి సాయికుమార్ పుస్తెమ్మట్టెలు అందజేశారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో డైరీ అసిస్టెంట్ మేనేజర్ ముష్కామ్ రాజు గౌడ్ ,సూపర్వైసర్ బోట్ల ప్రవీణ్ , సంస్థ అధ్యక్షులు, డైరెక్టర్లు ఉన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని కోనపల్లి గ్రామానికి చెందిన ముష్టం కనకరాజు గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుకునూరు పల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి రూ.5వేలు, కోనాయిపల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి రూ.6వేలు మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ల రమేష్, ముష్టం ఉపేందర్ గౌడ్, నాయని అంజయ్య, మిట్టపల్లి కృష్ణ, కంచి కరుణాకర్, ముచ్చర్ల నరేష్ యాదవ్ తదితరులు ఉన్నారు

నిరుపేద కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండలం కొల్గురు గ్రామంలో నిరుపేద పడిగే మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం ఆయన దహన సంస్కరణల కోసం మాజీ ఎంపిటిసి జ్యోతి స్వామి తోడుగా నిలిచారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడుపేదరికంలో జీవనం కొనసాగిస్తున్న మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దహన సంస్కరణలో తమ వంతు బాధ్యతగా ఆర్థిక సాయం అందించామన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే మల్లయ్య మృతి బాధాకరమన్నారు.ఆయన వెంట గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ జిల్లా కార్యదర్శి గంగాల రమేష్ వెల్లడి



నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ మండలంలో గురువారం ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడలు ప్రారంభిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ జిల్లా కార్యదర్శి గంగాల రమేష్ తెలిపారు. గురువారం ఉదయం 10 -11 గంటల మధ్య క్రీడోత్సవాలను తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్,టోల్ ప్లాజా, తూప్రాన్ క్రీడా ప్రాంగణంలో ప్రారంభిస్తారని తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అండర్ 14,17 విభాగాలలో క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. 29 న వాలీబాల్, 30 న ఖో - ఖో,31 న కబడ్డీ క్రీడలలో పోటీలు ఉంటాయన్నారు.

సారు మార్చిన బడి





- రాష్ట్ర సరిహద్దు గ్రామంలో పాఠశాల.. చదవడానికి రాని పిల్లలు
- అక్బర్ సార్ కృషితో మారిన పరిస్థితులు
- ఇతర రాష్ట్రాల నుంచి సైతం పాఠశాల సందర్శన
- సార్ కృషి పట్ల అభినందనలు

నవతెలంగాణ-మనూర్

సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని మారుమూల గ్రామమైన యన్ జి హుక్రాన అనే గ్రామం కర్ణాటక, తెలంగాణ రాష్టాల సరిహద్దులో ఉన్నది. ఆ గ్రామంలో ప్రజలు ఎక్కువ కన్నడ భాషే మాట్లాడుతారు. దాంతో అక్కడ ఉన్న తెలుగు పాఠశాలలో ఎవరూ చదువుకునే వారు కాదు. ఈ నేపథ్యంలో 2010లో డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొంది అక్బర్ సార్ టీచర్‌గా హుక్రాన పాఠశాలలో విధుల్లో చేరారు. అక్కడి వాతావరణం చూసి.. ఎలాగైనా ఆ దుస్థితిని మార్చాలనుకున్నాడు. దాంతో ప్రణాళికలు వేసి ముందుకు సాగాడు. పిల్లలకు, వారి తల్లిదండ్రులకు చదువు గురించి అవగాహన కల్పిస్తూ.. పాఠశాలల్లో చేర్చారు. మంచి బోదనా పద్దతులతో హుక్రాన పాఠశాలను ఆదర్శంగా నిలిపారు. 2014 నుంచి 2024వరకు పదేండ్లు హుక్రాన పాఠశాలలో పని చేసిన ఆయన.. పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశారు. ఆ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు.

అక్బర్ సార్ ఎంతో శ్రద్ధ తీసుకుంటారు..
-బి. ప్రవీణ్ కుమార్



చదువు అంటే భయం పడేవాళ్లం. అక్బర్ సార్ కొత్తగా మా పాఠశాల కు వచ్చి ఎంతో అభివృద్ధి చేశారు. విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చదువుతో పాటు క్రమశిక్షణ నేర్పారు. మాతో పాటుచదువు కున్న వాళ్ళు మంచి స్థాయిలో ఉన్నారు. మంచి అలవాట్లు, డబ్బు పొదుపు చేసుకోవడం, బ్యాంకు లావాదేవీలు గురించి ఇతరులకు మేము సూచనలు ఇచ్చేలా మమ్మల్ని తయారు చేశారు. చీకటిలో ఉన్న మాకు వెలుగును ఇచ్చిన ఆ సార్‌కు మేము రుణపడి ఉంటాం.

ఇంటర్ విద్యను బలోపేతం చేద్దాం

ప్రిన్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్

నవ తెలంగాణ - సిద్దిపేట

విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య ఎంతో కీలకమని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రిన్సిపల్స్ బాధ్యత ఎంతగానో ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలింగ కృష్ణ కుమార్ అన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఇతర జిల్లాలకు వెళ్లిన ప్రిన్సిపాల్ కు వీడ్కోలు, నూతనంగా జిల్లాకు విచ్చేసిన ప్రిన్సిపల్స్ కు స్వాగత కార్యక్రమాన్ని అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కూచంగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించి, శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రిన్సిపల్స్ ప్రత్యేక చర్వ తీసుకోవాలని సూచించారు. అనంతరం సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కిషన్, ప్రధాన కార్యదర్శిగా రాజన్న, ఉపాధ్యక్షులుగా దేవస్వామి, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా మధుశ్రీవాత్సవ, మహిళా కార్యదర్శిగా జ్యోతి, కార్యవర్గ సభ్యులుగా రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డిలు ఎన్నికయ్యారు. సంఘ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ఇంటర్ విద్యను బలోపేతం చేస్తామని నూతన కమిటీతో కృష్ణకుమార్ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఆయా కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.



కలెక్టర్‌కు గోనెవానికుంటపై ఫిర్యాదు

ఎంపీ రఘునందన్ తో కలిసి గ్రామస్తులు ఫిర్యాదు.



నవతెలంగాణ -ములుగు

జిల్లా కలెక్టర్ మను చౌదరి కి ఎంపీ రఘునందన్ రావు తో కలిసి సిద్దిపేట జిల్లా, ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన వ్యక్తులు సర్వే నంబర్ 290లో 9-22 ఎకరాల ప్రభుత్వ భూమి గత ప్రభుత్వంలోని ధరణి తప్పిదాల వలన ఒక ప్రైవేట్ కంపెనీ పేరును సూచిస్తుందని దానిని వెంటనే తొలగించాలని ఎంపీ రఘునందన్ రావుతో కలిసి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలోని రజినీకాంత్, సతీష్, అరుణ్, ప్రసాద్, శివకుమార్, నవీన్, నరేష్ లు పాల్గొన్నారు.


మెదక్ ఎంపీని కలసిన బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు



నవతెలంగాణ-మర్కుక్

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును బుధవారం బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు రాంరెడ్డి అధ్వర్యంలో బీజేపీ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసిశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో మత్తడి మైసమ్మ అమ్మవారి గుడి భూమి కబ్జాకు గురైయిందని వివరించారు. ఈ విషయమైన ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ విషయమై సంబంధిత అధికారుల పోన్ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మధు, నాయకులు పాలే మహేందర్, నర్సింలు, తదితరులున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కత్తి కార్తీక



నవతెలంగాణ దుబ్బాక రూరల్

అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని నగరం గ్రామానికి చెందిన జీడిపల్లి శ్రీనివాస్ (మాజీ వార్డు మెంబర్) కుమార్తె రమ్య వివాహానికి, దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన దండ్ల మల్లేశం కుమారుడి వివాహానికి బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో అక్బర్ పేట్ భూంపల్లి మండల్ అధ్యక్షుడు జీడిపల్లి రవి, చైర్మన్ కైలాసం, సిద్దిపేట్ జిల్లా ఉమెన్స్ రైట్స్ చైర్మన్ నారాయణరెడ్డి, కూడవెల్లి దేవాలయ మాజీ డైరెక్టర్ ఎలుకపల్లి స్వామి, నగరం గ్రామ అధ్యక్షులు తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్,బూత్ అధ్యక్షుడు నవీన్ కుమార్,యూత్ అధ్యక్షుడు నరేష్,సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి,మహేందర్ గౌడ్, భాస్కర్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలు పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉండేలా చూడాలి

డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డి



నవ తెలంగాణ - సిద్దిపేట

కళాశాలలను పరిశుభ్రంగా కచ్చితగా ఉండేలా చూడాలని డీఐఈఓ రవీందర్ రెడ్డి ప్రిన్సిపల్స్ కు సూచించారు. బుధవారం డిఐఈఓ కార్యాలయంలో విద్యాశాఖ సమీక్ష సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు పెంపొందించాలని, కళాశాలలు పరిశుభ్రంగా, పచ్చగా ఉండేలా చూడాలని, విద్యార్థులకు అకాడమిక్ ప్రకారం సిలబస్ ను పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు కత్తి కార్తీక పరామర్శ



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

ఇటీవల అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి గ్రామానికి చెందిన ఆకుల శంకర్ గౌడ్ లత దంపతులు పాముకాటుకు గురై అనారోగ్యం పాలయ్యారు. అలాగే అదే గ్రామానికి చెందిన పల్లె సుదర్శనం, చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన కీసర రాజవ్వ లు గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం పలువురి ద్వారా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ తెలుసుకుని బుధవారం బాధితులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ధైర్య పడద్దని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో అక్బర్ పేట్ భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కైలాసం, గ్రామ అధ్యక్షుడు శ్యామ్ రవి, గ్రామ ఉపాధ్యక్షుడు కుమార్, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి మహేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

